ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 19-02-2026 పేజీలు : 16


# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

- నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...
- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం



14 పేజీలో...

## ఆకాశంలో నెలవంక దర్శనం..
## నేటి నుంచే రంజాన్ నెల ప్రారంభం



8 పేజీలో...

## మాత శిశు కేంద్రం భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

-నెల రోజుల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి.
-వారం రోజుల్లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తాము.
-హాస్పిటల్ కావాల్సిన ఎక్యూప్ మెంట్ కోసం ప్రతిపాదనలు పంపించండి.
-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

15 పేజీలో...

భూ సమస్యలు తీర్చేందుకే

## భూముల రీ సర్వే

---- భూముల రీ సర్వేకు ప్రజలు సహకరించాలి
-------సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి కిషన్



15 పేజీలో...

# కుదేలవుతున్న కంది రైతులు

### దిగుబడి లేక ..ధర పతనంతో ఆందోళన

### కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు నోచుకోలేని మర్పల్లి




మర్పల్లి, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): మండలంలో కంది రైతుల పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. గత రెండు వారల క్రితం క్వింటాల్‌కు రూ. 8,000–9,000 వరకు పలికిన కంది ధరలు ప్రస్తుతం ఒక్కసారిగా రూ. 7,000--7,500కు పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాధార ప్రభావం వలన పంట సరిగా పండక పోవడం ఎంతో కష్టపడి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు.
మండలంలోని పలు గ్రామాల్లో ఈ సీజన్‌లో విస్తృతంగా కంది సాగు చేశారు. ప్రతి కులా వాతావరణంతో దిగుబడి అంతంత మాత్రంగానే , రావడం,మార్కెట్‌లో ధరలు క్షీణించడం రైతులకు గట్టి దెబ్బగా మారింది. ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు రైతులు లేవనెత్తుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లేకపోవడంతో గత్యంతరం లేక రైతులు ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలు చెప్పడంతో రైతులు తమ పంటను గిట్టుబాటు లేకుండా విక్రయించాల్సి వస్తోంది.రైతులు చెబుతున్న వివరాల ప్రకారం ఎరువులు, విత్తనాలు,

9 పేజీలో...

# ప్రత్యేక తరగతులతో ఉత్తమ ఫలితాలు సాధ్యం

- ప్రత్యేక తరగతులతో ఉత్తమ ఫలితాలు సాధ్యంలి
-పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ రాహుల్ రాజ్ సూచన



కొడిపల్లి ఫిబ్రవరి 18( విజన్ ఆంధ్ర) పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం కొడిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు.

13 పేజీలో...

# లారీ ఢీకొని వృద్ధుడు మృతి



నల్లబెల్లి, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర ) : లారీ ఢీకొని ఓ వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని శనిగరం జాతీయ రహదారి 365పై బుధవారం ఉదయం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. శనిగరం గ్రామానికి చెందిన బస్వరాజుల కుమారస్వామి (65) జాతీయ రహదారిని దాటుతుండగా మల్లంపల్లి నుంచి నర్సంపేట వైపునకు అతి వేగంగా వెళ్తున్న లారీ అతడిని ఢీకొట్టడంతో కుమారస్వామి అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కుమారస్వామి మృతితో శనిగరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వెంకటయ్యను అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహా



జహీరాబాద్ ఫిబ్రవరి 18 (విజనఆంధ్ర): జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవన్‌లో నిర్వహించిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా మాణిక్ ప్రభు స్కూల్ ప్రిన్సిపాల్ మరెల్లి వెంకటయ్యను అభినందిస్తూ సన్మానించారు. అంగవైకల్యం కలిగి ఉండి కూడా తాను స్వయంగా నిలదొక్కుకోవడమే కాకుండా మరో పాతిక మందికి జీవనోపాధి కల్పిస్తున్న విషయం తెలుసుకుని మంత్రి వెంకటయ్యను ప్రత్యేకంగా ప్రశంసించారు. 1984లో పాఠశాలను స్థాపించి నాలుగు దశాబ్దాలుగా విద్యా సేవలు అందిస్తూ, అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చిన విషయాన్ని వెంకటయ్య వివరించగా మంత్రి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఎక్కువ శాతం పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొనడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలను మరింత ప్రగతిపథంలో నడిపిస్తూ, నాణ్యమైన విద్య అందించాలనీ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

## మల్యాలలో ఘనంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాల పంపిణీ




మల్యాల, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : బుధవారం మల్యాల మండల కేంద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్ ) మరియు బి.ఎస్. రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పొందిన మహిళలకు స్వయం ఉపాధి పొందేందుకు మెరుగైన అవకాశాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ జయప్రసాద్, తహశీల్దార్ వసంత, ఈవో శ్రీకాంత్ మరియు ఫౌండేషన్ ప్రతినిధులు, శిక్షణ పొందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు శానిటైజర్ పంపిణీ

గంభీరావుపేట ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలోని గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు బుధవారం రోజున గ్రామ పచాయతీ ఆవరణలో సర్పంచ్ నక్క ప్రశాంత్ మరియు పలకవర్గ సభ్యులతో కలిసి. సబ్బులు, సరుపులు కొబ్బరి నూనె, షాంపులు డెటాల్ మొదలగు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కొల రాజు వార్డ్ సభ్యులు గొండ్లే తిరుపతి, గాడిచర్ల రాకేష్, అవునూరి కృష్ణ, గాధం శ్రీ విద్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

### జే ఇ ఇ మేయిన్ పరీక్షలలో మెరిసిన ఎల్ చరణ్ కి శుభాకాంక్షలు తెలిపిన నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు టి.వీరన్న



అలంపూర్ ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రానికి చెందిన మహా న్యూస్ రిపోర్టర్ ఎల్. తులసిరామ్ లక్ష్మి బాయి గార్ల కుమారుడు ఎల్.చరణ్ 2026వ సంవత్సరం జే ఇ ఇ మేయిన్ పరీక్షలలో 89.78 శాతం మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు తెలుగు వీరన్న, సమితి కోశాధికారి బికే.సురేష్ ఎల్.చరణ్ కి సమితి సభ్యులు ఎల్. తులసిరామ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

### శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ కాళికాదేవి అమ్మవారిని దర్శించుకున్న అయిజ మున్సిపాలిటీ పాలకవర్గం

అలంపూర్ ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారిని, శ్రీ కాళికా దేవి ఆలయంలో అమ్మవారిని అయిజ మున్సిపాలిటీ పాలకవర్గం దర్శించుకున్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ బీరప్ప దేవస్థానంలో కుర్వ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ సి.ఎం. సురేష్ ని, వైస్ చైర్మన్ మాల నర్సింహులు ని, మిగతా వార్డు కౌన్సిలర్లకు బిఆరాఎస్ పార్టీ నాయకులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీరప్ప గుడి కమిటీ సభ్యులు, కుర్వ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్లలో కేసీఆర్ జన్మదిన వేడుకల సందడి

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 17 (విజన్ ఆంధ్ర).: ఈరోజు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎదురుగట్ల గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కాల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు గోస్కుల రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి గ్రామంలోని సోదర సోదరీమణులకు స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అలాగే ప్రజలకు పండ్ల పంపిణీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డ హన్మాండ్లు, మాజీ జెడ్పిటిసి ఏష వాణి తిరుపతి, సర్పంచ్ జుట్టు నరేష్, మాజీ సర్పంచులు కటకం మల్లేశం, జంకె శ్రీనివాస్ రెడ్డి, పందుగ తిరుపతి, పెంద్యాల తిరుపతి, యమ తిరుపతి, దేవరాజు, తంపుల సుమన్, వెల్మ బాల్ రెడ్డి, కటకం చంద్రయ్య, లక్ష్మణ్ లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, మంద శ్రీనివాస్, సంతోష్, పెంద్యాల శంకర్, రామేశ్వర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, లెక్కె మధు, నితిన్ రెడ్డి, యువజన విభాగం నాయకులు పసుల అంజి, తిరుపతి, పార్టీ సీనియర్ నాయకులు



దొంతుల అంజన్ కుమార్, నరేష్, ఏష పర్శరం, స్వామి, నేదురు సంతోష్, యూత్ ప్రెసిడెంట్ వంగ ప్రవీణ్, బొల్లారం రమేష్, గోపు మాదు, రత్నాకర్ రెడ్డి, గుడిసె దేవరాజు, రవీందర్ రెడ్డి, షెఫీ, నేరెళ్ల నరసయ్య తదితర టిఆర్ఎస్ పార్టీ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో కోతుల బెడద.. భయాందోళనలో గ్రామాల ప్రజలు

తుంగతుర్తి, ఫిబ్రవరి 18( విజన్ ఆంధ్ర) తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ఇళ్ల పైకప్పులపై గుంపులుగా తిరుగుతూ, వీధుల్లో సంచరిస్తూ జనాలపై ఎగబడి కరుస్తున్న ఘటనలు వరుసగా వెలుగుచూస్తున్నాయి. దీంతో చిన్నారులు, వృద్ధులు ఇళ్ల బయటకు రావడానికే భయపడుతున్న పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో కోతుల సంచారం ఎక్కువగా ఉ ండటంతో మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండ్లు, ఆహార పదార్థాలు కనిపిస్తే వెంటనే లాక్కెళ్లడం, ప్రతిఘటిస్తే దాడి చేయడం సాధారణంగా మారింది. ఇటీవల కొన్ని గ్రామాలలో కోతుల దాడిలో పలువురు గాయపడినట్లు స్థానికులు తెలిపారు.గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం.గ్రామాల ప్రజలు చెబుతున్న ప్రకారం, అడవుల నాశనం, ఆహారం కొరత కారణంగా కోతులు గ్రామాల వైపు మళ్లుతున్నాయని భావిస్తున్నారు. అయితే పరిస్థితి నియంత్రణలోకి రాకపోతే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలే ఎన్నికైన గ్రామ సర్పంచులు వెంటనే స్పందించి కోతులను పట్టించి అటవీ ప్రాంతాలకు తరలించాలని ప్రజలు



కోరుతున్నారు. మండల కేంద్రంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కోతుల సంచారాన్ని అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైతే అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ఈ సమస్యపై అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో భద్రతా చర్యలు పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చిన్న తాండ్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తాళం

అలంపూర్ ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కొత్తగా నిర్మించిన భవనంలోని విద్యార్థులను కాంట్రాక్టర్ బయటకు పంపించి తాళం వేశారు. ఈ విషయమై కాంట్రాక్టర్ రమేష్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా నా పరిస్థితి చాలా దారుణంగా ఉంది,ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చిన్న తాండ్రపాడు గ్రామంలో కొత్తగా స్కూల్ భవనం నిర్మించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు బిల్లులు మంజూరు చేయకుండా అధికారులు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దానికి సంబంధించిన బిల్లు ఏఈ అజాం బిల్లును ఆపడం జరిగిందని ఆవేదన చెందారు. భవనం కోసం తెచ్చిన అమౌంట్ కు వడ్డీలు కట్టలేక నరకయాతన అనుభవిస్తున్నాను, ఏ ఈ డి ఇ లు మాత్రం అప్పుడు వస్తాను ఇప్పుడు వస్తాను అంటూ కాలయాపన చేస్తున్నారు. దానికి సంబంధించిన బిల్లులు ఇస్తేనే తాళం తీస్తానంటూ పేర్కొన్నారు.



## భవిత కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్, ఫిబ్రవరి 18 : (విజన్ ఆంధ్ర )ఆర్మూర్, నందిపేట్ మండల కేంద్రాలలో గల భవిత సెంటర్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన ఈ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంను తనిఖీ చేసి, నిర్వహణ తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. చిన్నారులను కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి కరచాలనం చేస్తూ, వారికి చాక్లెట్లు పంచి పెట్టారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని గాయపర్చే పదునైన వస్తువులు వంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. యాక్టివిటీ రూమ్, థెరపీ రూమ్, టాయిలెట్స్, ఆఫీసు గదితో పాటు భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నందిపేట్ మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న భవిత సెంటర్ ను సందర్శించారు. పనులను వేగంగా, నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చిన్నారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాంపు వంటి వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు జి.రవి, ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.



# కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి ఎంపీ ఈటల రాజేందర్‌కు వివాహ ఆహ్వానం



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ అధ్యక్షులు ప్రభాకర్ గుప్తా కుమార్తె వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ను కలుసుకుని వివాహానికి ఆహ్వానించారు. కుటుంబ సభ్యుల తరఫున వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎంపీ ఈటల రాజేందర్, శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెకె శేఖర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, రావుల పృథ్వి, జగదీష్ గుప్తా, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

**- పట్టణాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిరూపించిన ప్రజలు**

జహీరాబాద్ ఫిబ్రవరి 18 (విజనఆంధ్ర) : జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో పట్టణంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పట్టణాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని విశ్వసించిన ప్రజలు తమ తీర్పుతో మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్‌కు కట్టబెట్టారని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జహీరాబాద్ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని, అభివృద్ధి మరియు పారదర్శక పాలన కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు పార్లమెంట్ ఇంచార్జిగా మంత్రి అజారుద్దీన్, కో–ఆర్డినేటర్‌గా టీఎంఆర్‌ఈఐఎస్ చైర్మన్ మహమ్మద్ ఫహీమ్ ఖురేషి, పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్ మార్గదర్శకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని సాధించగలిగామని వివరించారు. ఈ విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చంద్రశేఖర్, మాజీ టీజీఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, సీడీసీ చైర్మన్, ఆత్మ కమిటీ చైర్మన్, పట్టణ–మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తూ పట్టణంలో మౌలిక సదుపాయాల విస్తరణ, సమగ్ర అభివృద్ధి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లు సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ విశ్వసనీయ పాలన అందిస్తామని, జహీరాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు హామీ ఇచ్చారు.



# పట్టుదలే విజయానికి బాట

**- పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**



తుంగతుర్తి, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : కష్టపడి చదివితేనే విజయ ఫలితం దక్కుతుందని, ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని వెంపటి గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య సూచించారు. మండల పరిధిలోని వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'సాక్షి' పత్రిక సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉపసర్పంచ్ దాసరి మంజుల రామచంద్రుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలక మలుపు అని పేర్కొన్నారు. సమయాన్ని వృథా చేయకుండా పాఠ్యాంశాలపై పూర్తి దృష్టి సారించాలని, రోజువారీ చదువు పట్టికను రూపొందించుకుని ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే తప్పక ఉత్తీర్ణులవుతారని హితవు పలికారు. ఉపసర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు మాట్లాడుతూ 'సాక్షి' స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు. మండలంలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులందరికీ విజయాశీస్సులు అందజేశారు. అనంతరం పాఠశాలలోని మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, 'సాక్షి' పత్రిక తుంగతుర్తి సర్క్యులేషన్ ఇంచార్జి కాంపాటి వెంకటేశ్వర్లు, జర్నలిస్టు వర్ధిల్లి వీరమల్లు, తల్లిదండ్రుల కమిటీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, తూము బిక్షం, ఉపాధ్యాయులు వీరమల్లు, సురేందర్ రావు, బాలయ్య, సుచిత, నరసయ్య, పద్మ, మోతే శ్రీనివాస్, టీవీ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడిగా నిలిచిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా జీడిమెట్ల గ్రామ మహిళకు లక్ష రూపాయల మంజూరు -- చింతల్ కార్యాలయంలో ఎల్వోసీ పత్రాల అందజేత**



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే కేపీ వివేకానంద్ మరోసారి ఆపద్బాంధవుడిగా నిలిచారు. 132వ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామానికి చెందిన కుమ్మరి లలిత (54) భర్త కృష్ణ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లలితకు రూ.1,00,000/- (లక్ష రూపాయలు) మంజూరు చేయించారు. నేడు చింతల్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారురాల కుటుంబ సభ్యులకు ఎల్వోసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ ప్రజల కష్టసుఖాలలో అండగా నిలిచే నాయకుడు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్యం పొందలేక ఇబ్బంది పడుతున్న ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్లకంటి కుమార్, బాల మల్లేష్, జయం చారి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజా సేవలో నిరంతరం ముందుండే ఎమ్మెల్యే చర్యలను స్థానికులు అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- శంభీపూర్ రాజు భరోసా**

**శంబిపూర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో భేటీ**

**- వినతులు స్వీకరించి చర్యలకు హామీ**



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వినతులను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల పక్షాన నిలబడటం తమ ధ్యేయమని, ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కారం దిశగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. అలాగే రాబోయే పలు ప్రజా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని నాయకులు, కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో సాగగా, ప్రజా సమస్యల పరిష్కారంపై ఆశాభావం వ్యక్తమైంది.



## ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నల్లబెల్లి, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత ఆధ్వర్యంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గిన్నారపు బుచ్చన్న,ఆంగ్ల ఉపాధ్యాయులు సునీల్ బృందంచే బుధవారం మేడపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన చేశారు. నేడు, రేపు కేజీబీవీ, కారుణ్య జ్యోతి పాఠశాల, నందిగామ, రంగాపూర్ ఉన్నత పాఠశాలలో కూడా ఈ టీం పరిశీలన చేయనుందన్నారు. మేడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలోని మరొక టీం మిగతా పాఠశాలలో పరిశీలన చేస్తారన్నారు.

## బల్మూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు



బల్మూర్ (అచ్చంపేట) ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) బల్మూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు బుధవారం మండలంలోని రామ్ నగర్ గ్రామపంచాయతీ రైతు వేదికలో బల్మూర్ లింగాల ఉప్పునుంతల మండలాల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రాజేశ్వరి బల్మూర్ సిడిపిఓ దమయంతి జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ విజ్ఞాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రీ స్కూల్ టైం టేబుల్ ప్రకారం అంగన్వాడి కేంద్రాలు నిర్వహించాలని అదేవిధంగా పిల్లలకు మెనూ ప్రకారం ఆరోగ్యలక్ష్మి భోజనం పెట్టాలని ఆమె అన్నారు ప్రతినెల ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు 0 నుంచి 5 సంవత్సరాల బాలబాలికలను కరెక్టుగా ఎత్తులు బరువులు చూసి ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ,భూషణ ట్రాకర్‌యాప్‌లో నమోదు చేయాలని అంగన్వాడి టీచర్లకు ఆమె సూచించారు సున్నా నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలన్నారు అదేవిధంగా సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు పిల్లలను విద్యను అభ్యసించే విధంగా చూడాలని వారికి అందించి పౌష్టికాహారని తప్పనిసరిగా అందించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ విజ్ఞాన్ సూపర్వైజర్స్ పోషణ అభియాన్ అంగన్వాడి టీచర్లు బల్మూర్ లింగాల ఉప్పునుంతల మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొంది ఏళ్లు గడిచిన అందని ప్రభుత్వ ప్రావిడెంట్ ఫండ్,ఇతర పారితోషికాలు..

**50 ఏళ్లకు పైన ప్రభుత్వనికి సేవ, చేసిన విశ్రాంత ఉద్యోగి..**

**ప్రభుత్వం ఆదుకోవాలి ఆరోగ్యం క్షమిస్తుంది...**

**విశ్రాంత ఉద్యోగి మచ్చయ్య విన్నపం...**



ప్రభుత్వానికి సుమారు 50 ఏళ్లకు పైన విద్యా విద్యాశాఖలో సేవలందించి, ఉద్యోగ విరమణ పొంది రెండేళ్లకు పైన గడిచిపోయిన, ప్రభుత్వము చూసావా అందించాల్సిన పిఎఫ్, ఇతర నిధి నేటికీ అందక నా ఆరోగ్యం క్షీనిస్తుందని విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగి తాడిచెర్ల మచ్చయ్య బోరున విలపిస్తూ తెలిపారు. విజన్ ఆంధ్ర దినపత్రిక జర్నలిస్ట్ మచ్చయ్య గాధ కోసం మచ్చెను కదిలించగా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నాటి ఉమ్మడి కరీంనగర్, శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన తాడిచెర్ల మచ్చయ్య అనే నేను గత 50 ఏళ్ల క్రితం విద్యాశాఖలో పాఠశాల శుభ్రం చేసే పనికి నాటి హుజురాబాద్ తాలూకాలోని భీమదేవరపల్లి, మంచినీళ్ల బండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఒక్క నెలకు 45 రూపాయల వేతనానికి, నాడు 17 సంవత్సరాలు ప్రభుత్వ విద్యా శాఖలో కొత్తగట్టు నుండి కాలినడకన, సైకిల్ పై వెళ్లి పాఠశాలను శుభ్రం చేసి సేవలు అందించిన తనకు ప్రభుత్వము విద్యాశాఖలో నాలుగవ తరగతి ఉద్యోగిగా గుర్తింపునిచ్చి శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో గల నాటి గొల్ల పల్లి, నేటి నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సబ్ ఆర్డినేట్ గా పాఠశాల శుభ్రం చేస్తూ విద్యార్థులకు సేవలు అందించి 2023 డిసెంబర్ 28 రోజున పదవి విరమణ పొంది ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పూర్తి సమాచారాన్ని జిల్లా పరిషత్ కు సమర్పించడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు ప్రభుత్వము నుండి రావాల్సిన నిధి రాకపోవడంతో జిల్లా పరిషత్ లో సంప్రదించడం జరిగిందని ఇతర కార్యాలయాల్లో కూడా తన నిధి కోసం సంప్రదించగా తనకు ఎలాంటి సమాచారం అందడం లేదని, రోజురోజుకు అప్పులు పెరిగిపోయి. కుటుంబ పోషణ ఇబ్బందులు, మనస్థాపం కలిగించడంతో, అనారోగ్యానికి గురికావడం ఇటీవల అప్పులు చేసి వైద్యం కూడ చేయించుకున్నాడు జరిగిందని, ఇప్పటికైన పాలకులు, ప్రభుత్వ అధికారులు స్పందించి తనకు రావాల్సిన నిధిని అందజేయుటకు కృషిచేసి, తనను, తన కుటుంబాన్ని ఆదుకోవాలని, విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగి తాడిచెర్ల మచ్చయ్య, కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా ఉర్సు జాతర

- ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- చింతల్ హెచ్ఎంటి రోడ్ ఫైజుద్దీన్ షా ఖాద్రి దర్గాలో భక్తులతో కలిసి ప్రార్థనలు
- ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ హెచ్ఎంటి రోడ్‌లో ఉన్న ఫైజుద్దీన్ షా ఖాద్రి దర్గాలో సయ్యద్ ఖాజా ఖాద్రి ఆధ్వర్యంలో ఉర్సు జాతర, ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దర్గా నిర్వాహకుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన శ్రీశైలం గౌడ్, దర్గాలో నిర్వహించిన ఉర్సు కార్యక్రమంలో భాగస్వామ్యమై ఆధ్యాత్మిక వేడుకల వైభవాన్ని వీక్షించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదరసోదరీమణులందరికీ రంజాన్ మాస ప్రారంభ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. సామరస్యంతో, సోదరభావంతో సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాజా భాయ్, మక్బుల్, షాకీర్, మహమ్మద్ చోటు, మల్లం శీను, తోకల శీను మురియతో పాటు స్థానిక డివిజన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఉర్సు జాతర సందర్భంగా దర్గా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బాల్కొండలో జోరుగ అభివృద్ధి పనులు

బాల్కొండ విజన్ ఆంధ్ర ఆర్. సి) ఫిబ్రవరి 18: నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియో జికవర్గ కేంద్ర మైన బాల్కొండలో జోరుగ పలు అభివృద్ధి పనులు ఉపందుకుందు కోవడం పట్ల ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తు న్నారు, ఇందులో భాగంగా బుధ వారం రోజున బాల్కొండ లోని వీక్లీ మార్కెట్‌లో టాయలెట్స్ నిర్మానానికి స్థానిక మేజర్ గ్రామ పంచా యతీ సర్పంచ్ గాండ్ల రాజేష్ భూమి పూజను నిర్వ హించారు, ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్ సర్పంచ్ గాండ్ల రాజేష్ ఉప సర్పంచ్ గాండ్ల గ్రామ పంచా యత్ కార్యదర్శి జి. రజనీకాంత్ రెడ్డి,ఉపాధి హామీ అధి కారిని ఇబదిరా,కాంగ్రెస్ నాయకులు కుందారపు శ్రీనివాస్, సంజీవ్ గౌడ్ యునోస్,వార్డ్ మెంబర్స్ నవీన్ కుమార్. వివేక్. కొత్తింటి రాకేష్. రవి కుమార్. పిట్ల తేజ. కిషన్,గంగాధర్. ఏపీవో ఇందిరా మేడం. టి ఏ రవీందర్ సార్. శేషు బొట్ల మధుసూదన్ .నర్సింగ్ రావు సార్ పిట్ల దయాకర్, మెడికల్ నవీన్ పాల్గొ న్నారు.

జి. పి పాలక వర్గంలో విద్యా వంతులే





బాల్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కనివిని ఎరుగని రీతిలో విద్యావంతులు సర్పంచ్ నుండి వార్డు మెంబర్ దాకా ఎన్నిక కావడం విశేషం.ఇది ఇలా ఉండగా బాల్కొండ మేజర్ గ్రామ పంచాతి సర్పంచ్ గాండ్ల రాజేష్ పాలక వర్గం నిర్ణయశీ మేరకు 1వ వార్డ్ మొదలుకొని 16 వార్డుల్లో ఒక్కొక్క రోజు ఆయా వార్డుల్లో పరిసరాలు పరిశుద్ధ పరిశుభ్రత లో భాగంగా పెరుక పోయిన చెత్తను తొలగించారు, పైగా గత వారం నుండి గ్రామ పంచాయతి సర్పంచ్ గాండ్ల రాజేష్ ఆదేశాల తో జి. పి.కార్యదర్శి జి. రజనీ కాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో బాల్కొండ పుర వీధుల్లో దోమల నివారణ నిమిత్తశీ దోమ మందుల్ని పిచికారు చేయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాల్కొండ గ్రామ పంచాయతీ ఎన్ని కల్లో "దేశ స్వాతంత్రం నుండి మొట్ట మొదటి సారి కనివిని ఎరుగని రీతిలో " ఓటుకు నోటు ఇచ్చిన వాళ్ళని " కాదని విద్యావంతుల్ని ఏన్నుకోవడం" విశేషం మని ఎన్నికల్లో విశేషమైన పాత్ర పోశించిన గ్రామ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ ఆమ్ సంగం సభ్యులకు బాల్కొండ కు చెందిన సీనియర్ సిటిజెన్ మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గ నైజేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు సెక్రెటరీ జనరల్ బిఆర్ నర్సింగ్ రావు హర్షం వ్యక్తం చేశారు.బాల్కొండ సమ స్యలపై అవగాహన ఉన్న బాల్కొండ విద్యావేత్త గాండ్ల రాజేష్ ను సర్పంచ్‌గా ఎన్నుకో వడం పట్ల గ్రామ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందని నర్సింగ్ రావు బాల్కొండ ప్రజల్ని మరియు జి. పి పాలక వర్గాన్ని అభినందిం చారు.

# అంగన్వాడీ కేంద్రంలో యూనిఫామ్‌లు పంపిణీ...



బోధన్, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) : బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలోని హరిజనవాడలో గల అంగన్వాడీ కేంద్రం పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు. బుధవారం కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాలూర సర్పంచ్ సోక్కం లావణ్య రవి చేతుల మీదుగా చిన్నారులకు యూనిఫామ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, గంగవేణి, అంగన్వాడి టీచర్లు గంగామణి, సునీత, మహదేవి, గోదావరి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ను సత్కరించిన గ్రంథాలయం చైర్మన్..



బోధన్, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి దంపతులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి ఘనంగా సత్కరించారు. పట్టణంలోని ఆమె నివాసంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నవీన్, అర్షద్ పాషా తదితరులు ఉన్నారు.

# కోతుల బెడదకు చెక్ పెట్టేందుకు పోతుగల్ గ్రామంలో వినూత్న ప్రయత్నం

విజన్ ఆంధ్ర ,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న కోతుల బెడదతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల పైకప్పులు, పంటలు, చిన్నారులు మరియు వృద్ధులకు కోతులు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో బుధవారం గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ మరియు వార్డ్ సభ్యుల ఆధ్వర్యంలో కోతులను గ్రామం నుంచి తరిమివేయడానికి వినూత్న కార్యక్రమం నిర్వహించారు. కోతులు భయపడే విధంగా చింపాంజీ వేషధారణ చేయించి గ్రామ వీధులన్నింటిలో తిరుగుతూ వాటిని అడవుల వైపు తరలించే ప్రయత్నం చేశారు.గ్రామంలో కోతుల సంచారం ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటకు రావడానికే భయపడుతున్న పరిస్థితి నెలకొనగా, ఈ



కార్యక్రమం ద్వారా సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. కోతుల బెడద పూర్తిగా తగ్గే వరకు మరిన్ని చర్యలు చేపడతామని గ్రామ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకారం అందించారు. గ్రామ ప్రజల భద్రత కోసం ఇలాంటి చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం

అనంతగిరి, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో బుధవారం గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర సిరి పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతను రైతులకు వివరించారు. అనంతరం సిరి ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు కిసాన్ సేవారత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. గత 60 సంవత్సరాలుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో భూసారం దెబ్బతిన్నదని అన్నారు నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. సహజ సిద్ధ పద్ధతులతో భూసారం పెంచడం చీడపీడల నివారణపై ఎలాంటి పెట్టుబడులు లేకుండా పలు పద్దతులను రైతులకు వివరించారు గ్రామంలో ప్రతి యొక్క రైతుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఉండాలని డాక్టర్ మొలుగూరి గోపయ్య అన్నారు.గ్రామానికి చెందిన



రైతు కొల్లు సుబ్బారావు మాట్లాడుతూ తనకున్న వ్యవసాయ భూమిలో వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి ఒక అర ఎకరం పొలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కొల్లు సుబ్బారావు, రేవూరి పెద వెంకటేశ్వర్లు, తెలగపల్లి సైదులు, దేవులపల్లి నరసింహరావు, రేవూరి రాంబాబు, చిప్పల రాంబాబు, పగిడి వెంకటేశ్వర్లు, అల్లు రమేష్, బొర్ర వెంకటయ్య, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, గద్దె వెంకటేశ్వర్లు, కంటు చినవీరయ్య, జగన్నాథం, పుల్లప్ప,చిప్పల వెంకటయ్య, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తానూర్ వ్యవసాయ సహకార కార్యాలయాన్ని సందర్శించిన శైలజ

తానూర్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): సహకార భారతి ఆల్ ఇండియా మహిళా కోఆపరేటివ్ సొసైటీస్ ప్రకోష్ఠ ప్రముఖ్, అడ్వకేట్ శైలజ తపాల ఇందూర్ విభాగ పర్యటనలో భాగంగా బుధవారం తానూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు,?ఈ సందర్భంగా తానూర్, కుబీర్, ముధోల్ మండలాల సీఈఓలు, కార్యాలయ సిబ్బందితో ఆమె సమావేశమయ్యారు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, అనంతరం సొసైటీల బలోపేతానికి, అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో సీఈవోలు సాయారెడ్డి, క్రాంతి కుమార్,భూమయ్య,సభ్యులు పాల్గొన్నారు.




# మంచిర్యాల కార్పొరేషన్ తొలి మేయర్ ధరణి మధుకర్

**- ఘనంగా సన్మానించిన శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవాసమితి భక్తులు**

**- నస్పూర్ కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణాకి కృషి**

నస్పూర్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ ధర్ని మధుకర్, నస్పూర్ ఏరియా కార్పొరేటర్లను బుదవారం శ్రీరాంపూర్ – నస్పూర్ ప్రెస్ క్లబ్ లో శ్రీరాంపూర్ అయ్యప్ప సేవా సమితి అయ్యప్ప భక్తులు ఘణంగా సన్మానించారు. నస్పూర్ శ్రీ అయ్యప్ప సేవా సమితి గౌరవ అధ్యక్షుడు పేరం రమేష్, అధ్యక్షుడు గోలి వజ్రవేళు, ప్రధాన కార్యదర్శి మారిశెట్టి కుమారస్వామి, శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానం అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ శివ, ఉపాధ్యక్షుడు సుంకెనపెల్లి రాజేందర్లు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేటర్లను శాలువాలతో ఘణంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు. అలాగే కార్పొరేటర్లు అగలూటి రాణి రాజు, రాచకొండ గోపాల్రావు, బొడ్డు స్వప్న తిరుపతి, ఇరుగదిండ్ల రవిందర్, ఎంబడి కుమారస్వామి, మర్రి శ్రీలత రాజమౌళి, తోట రజిత శ్రీనివాస్లను శాలువాలతో ఘణంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధూకర్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వాములకు కార్తీక మాసంలో అన్నదానం చేసి పడిపూజ చేయించిన ఫలంగానే తనను



ఎమ్మెల్యే ప్రేంసాగర్రావు మేయర్ అవకాశం కల్పించారని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి ఆశిస్సులతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నస్పూర్ కాలనీ షిర్కే అయ్యప్ప సన్నిదానం ఆవరణలో ఎమ్మెల్యే ప్రేంసాగర్రావు సహకారంతో అయ్యప్ప భక్తుల ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. నస్పూర్ ఏరియాలాంటి పెద్ద ప్రాంతంలో అయ్యప్ప దేవాలయం నిర్మించు కోవాల్సిన భాధ్యత అయ్యప్ప భక్తులకు ఉందన్నారు. తనవంతు భాగస్వామ్యం కూడా ఉంటుందని చెప్పారు. అధ్యాత్మిక జీవితంతో మనిషిలో మంచి మార్పు, సేవా భావం, క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ శ్రీ అయ్యప్ప సేవా సమితి ఉపాధ్యక్షుడు మర్రి మొగిళి, కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యర్శి సాంబశివ, కోశాధికారి రాజేందర్, సబ్యులు ప్రణయ్, సురేష్రెడ్డి, సంతోష్నాయక్, భూపతి అశోక్, గడ్డం చంద్రయ్య, డాక్టర్ రాజేష్, జితెందర్రెడ్డి, కార్తీక్, అంకూస్, నగేష్, శేఖర్, సూరి, కమలాకర్, రాము, మహేష్, సురేష్, చందు, శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానం ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం, కార్యదర్శి రాజశ్రీ మధు, ఉపాధ్యక్షుడు పడాల లింగయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో ఘనంగా రక్తదాన శిబిరం



- మధుబాబు నాయుడు మజ్జి బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం

- ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జగద్గిరిగుట్ట బస్ స్టాప్ వద్ద సామాజిక సేవా కార్యక్రమంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని మధుబాబు నాయుడు మజ్జి, వారి బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ చేయవచ్చని తెలిపారు. యువత ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. శిబిరంలో స్థానిక యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో రావుల పృథ్వి, భరత్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, కుమార్, కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు. సమాజానికి అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహించాలనే అభిప్రాయాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## కౌన్సిలర్ గా ఎన్నికైన మాస్టర్ శేక్షావలి అచారిని సన్మానించిన అయిజ కాంగ్రెస్ పార్టీ నాయకులు



అలంపూర్ పిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో నూతనంగా 19వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శేక్షావలి అచ్చరి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శాలువ కప్పి శుభాకాంక్షల తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దమనుషులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

బోధన్, ఫిబ్రవరి18 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుమలంచ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ జాఫర్ విచ్చేసి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ నిఖత్ కౌసర్ కళాశాల చరిత్రను, తాము సాధించిన విజయాలను విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన జనతా ఆటో యూనియన్

జీడిమెట్ల, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : మెలుకో ఆటో డ్రైవర్స్ అన్నా గ్రేటర్ హైదరాబాద్ జనతా ఆటో డ్రైవర్స్ యూనియన్ తమ సేవాస్ఫూర్తిని మరోసారి చాటుకుంది. యూనియన్‌కు చెందిన సభ్యుడు ఎరోజిపల్లి బాలరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నేపథ్యంలో, ఆయన కుటుంబానికి యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. నిజామాబాద్ జిల్లా బ్రహ్మంపల్లి గ్రామానికి చెందిన బాలరాజు గ్రేటర్ హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ యూనియన్‌లో క్రియాశీలక సభ్యుడిగా పనిచేశారు. జనవరి 31, 2026న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

ఈ నేపథ్యంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో, ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ సమక్షంలో మృతుడి కుటుంబానికి రూ.40,398 ఆర్థిక సాయం అందజేశారు. ఈ మొత్తాన్ని బాలరాజు భార్య స్మితకు ఎస్ హెచ్ ఓ మల్లేష్ చేతుల మీదుగా అందజేసి యూనియన్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, "సభ్యుల సంక్షేమమే మా లక్ష్యం అని అన్నారు. కష్టకాలంలో కుటుంబాలకు అండగా నిలవడం మా



బాధ్యతగా భావిస్తున్నాం అని చెప్పారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం" అని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ యూనియన్ సేవాభావాన్ని అభినందిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సభ్యుల ఐక్యత, పరస్పర సహకారం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్న యూనియన్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన పొందింది.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే

- భారీగా తరలివచ్చిన భక్తులు

జహీరాబాద్ ఫిబ్రవరి 18 (విజనఆంధ్ర): అష్ట తీర్థాల నిలయం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో నవాహ్నిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం 4.30 గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. అగ్నిదేవతకు పూజలు సమర్పించి అగ్నిగుండ ప్రవేశం చేశారు. గ్రామానికి చెందిన పురోహితుడు గౌరీశంకర్ ప్రదర్శించిన నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం రుద్రస్వాహాకార హోమం పూర్ణాహుతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై పార్వతి సంగమేశ్వర స్వామివారు వధూవరుల వేషధారణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆది దంపతుల కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. సురేష్ కుమార్ శెట్కార్, మాణిక్ రావు దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు హరి మహారాజ్, అంజయ్య స్వామి జీలకర్ర బెల్లం, కన్యాదాన తంతు నిర్వహించారు.



వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో శ్రీ పార్వతి దేవికి సంగమేశ్వరుడు శాస్త్రోక్తంగా మాంగల్యధారణ చేశారు. ఆగమ శాస్త్ర ప్రకారం జరిగిన కళ్యాణోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి, జహీరాబాద్ మరియు పరిసర గ్రామాల నుంచి అశేష భక్తజనం తరలివచ్చారు. "ఓం నమః శివాయ" పంచాక్షరి మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో సి.ఎఫ్.వో శివరాజ్, రంగారావు, సారా శ్రీనివాసరావు, దేవస్థానం చైర్మన్ చంద్రశేఖర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, గ్రామ సర్పంచ్ వినోద్ బాలరాజ్, నాయకులు హనుమంతరావు పాటిల్, వెంకటేశం, రజినిప్రియ సంతోష్ పాటిల్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రవాణా కష్టాలకు ముగింపు

- సూరారం వారాంతపు సంత తరలింపు

-వందలాది వాహనాల నిలిచిపోయే పరిస్థితికి చెక్

-- ట్రాఫిక్ పోలీసుల తక్షణ చర్య

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): సూరారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రతి వారం నిర్వహించబడుతున్న వారాంతపు సంత కారణంగా నెలకొంటున్న తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. సంత రోజుల్లో వందలాది వాహనాలు గంటల తరబడి నిలిచిపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రజల నుంచి వరుస ఫిర్యాదులు అందడంతో ట్రాఫిక్ పోలీసులు తక్షణ చర్యలకు దిగారు. స్థానిక పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త కొల రవీందర్ ముదిరాజ్ ఈ సమస్యను ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి, సూరారం ట్రాఫిక్ సీఐ నర్సింహారావు దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితిని సమీక్షించిన అధికారులు, వారాంతపు సంతను సమీపంలోని తిరుమల కాలనికి తరలించాలని నిర్ణయించారు. దీంతో ప్రధాన రహదారిపై రద్దీ గణనీయంగా తగ్గి, వాహనదారులు, ప్రయాణికులకు ఊరట లభించింది. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సీఐ నర్సింహారావును సాయిబాబా నగర్ కాలనీలో శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, సాయిబాబా నగర్ పరిసరాల్లో



కూడా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వారాంతపు సంతల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత సంచులను ప్రోత్సహించాలని, వ్యాపారులకు మైక్ ద్వారా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. "మనమంతా కలిసి పర్యావరణాన్ని కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహారావు మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు లేకుండా వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. చట్టాల అమలులో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, వేణు, కృష్ణ, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ టౌన్ రిపోర్టర్ రాజుల రామనాథం
## కిసాన్ నగర్ సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి
# భూమి పూజ



విజన్ ఆంధ్ర బాల్కొండ ఫిబ్రవరి 18: కిసాన్ నగర్ వడ్డెర కాలనీ యందు 5 వార్డులో 3,50,000 వ్యయంతో సీసీ డ్రైనేజ్ మరియు కలవట్ల నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రామరాజు గౌడ్ ఏఈ షరీఫ్ ఈవో రేణుకాదేవి ఉప సర్పంచ్ స్వామి వార్డ్ మెంబర్ లక్ష్మణ్ మోతిరాం ప్రసాద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు హనుమంత్ వడ్డెర సంఘం అధ్యక్షులు పోశెట్టి సంఘం సభ్యులు మరియు యాదగిరి కాంట్రాక్టర్ వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో జై భీమ్ మహాసేన
## ఆమరణ నిరాహార దీక్షకు పిలుపు



### గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి
### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జై భీమ్ మహాసేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన ఆహ్వాన పత్రికను నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి మల్కాజ్గిరి లోక్‌సభ సభ్యుడు ఈటల రాజేందర్ ని కలిసి దీక్షకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందించారు. దీక్ష ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణలో భాగంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావుల పృథ్వి, శ్రీనివాసరెడ్డి, ఆకుల ప్రభాకర్ గుప్తా, జగదీష్ గుప్తా, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. జై భీమ్ మహాసేన చేపట్టనున్న ఈ ఆమరణ నిరాహార దీక్షకు స్థానిక ప్రజలు, సామాజిక సంస్థలు మద్దతు ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర స్థాయి లాంగ్ జంప్ పోటీలకు
## పోతుగల్ విద్యార్థి ఎంపిక

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ ముస్తాబాద్ మండలం పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి డి. రామ్ చరణ్ క్రీడల్లో ప్రతిభ కనబర్చుతూ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. సీఎం కప్ రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి క్రీడా పోటీలలో లాంగ్ జంప్ విభాగంలో పాల్గొన్న రామ్ చరణ్ మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తడకల శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో సాధన చేస్తే రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయంపై గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోలా కృష్ణ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ రామ్ చరణ్‌ను అభినందించారు. ఈ విజయం పాఠశాలకు మరియు గ్రామానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని వారు పేర్కొన్నారు.

# కంప్యూటర్ సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొడంగల్ లో ప్రపంచ కంప్యూటర్ దినోత్సవం 15-02-2026 ను పురస్కరించుకొని కళాశాల కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ గతంలో అక్షర జ్ఞానం ఉన్న వారిని అక్షరాస్యులుగా పరిగణించే వారని కాని నేడు అక్షర జ్ఞానంతో పాటుగా కంప్యూటర్ జ్ఞానం ఉంటేనే అక్షరాస్యులుగా పరిగణిస్తున్న సందర్భం ఉందని తెలిపారు. నేటి కాలంలో నైపుణ్య ఆధారిత విద్య ప్రాధాన్యతను సంతరించుకుందని, కంప్యూటర్ విద్యకు ఇది సంపూర్ణంగా వర్తిస్తుందన్నారు. కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబేజ్ రూపొందించిన అతిపెద్ద కంప్యూటర్ నుండి నేటి యం3 వంటి అతిచిన్న కంప్యూటర్ వరకు కంప్యూటర్ నిర్మాణం మరియు పనితీరులో విస్తృత మార్పులెన్నో వచ్చాయని తెలిపారు. మొదటి తరం కంప్యూటర్లలో వాక్యం ట్యూబ్స్ మరియు మాగ్నెటిక్ డ్రమ్స్ మాత్రమే ఉపయోగించే వారని, కాని నేడు ఉపయోగిస్తున్న 5వ తరం కంప్యూటర్లలో బహుళ ప్రయోజక కృత్రిమ మేధను ఉపయోగిస్తున్నారని, క్వాంటం కంప్యూటింగ్ ఆధారిత 6వ తరం కంప్యూటర్లు త్వరలోనే రాబోతున్నాయన్నారు. విద్యార్థులు తమ సాధారణ డిగ్రీతో పాటుగా ఐ. ఐ. టి బాంబే, స్వయం (ఎన్. పి. టి. ఇ.ఎల్, పి. యం. ఇ. విద్య) వంటి పోర్టల్స్ ద్వారా సర్టిఫికెట్ కోర్సుల్ని, జావా, సి లాంగ్వేజ్, సి ప్లస్. ప్లస్ వంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ లో అదనపు ప్రావీణ్యాన్ని సంపాదించి ఉద్యోగ అవకాశాల్ని మెరుగుపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ. క్యూ. ఎ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఆర్. శ్రీనివాస్, డా. కె.రమేశ్ బాబు, టి. స్వరూప రాణి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల కాల్చివేతతో కాలుష్య భయం...

- జగంగుట్ట డంపింగ్ యార్డ్‌పై ఆందోళనలు
- ప్రజల ఆరోగ్యం, రైతుల పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి: డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి



చేవెళ్ల,ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : జగంగుట్ట డంపింగ్ యార్డ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్లక్ష్యంగా కాల్చడం వల్ల పరిసర ప్రాంతాలు కాలుష్య మబ్బులో కూరుకుపోతున్నాని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యర్థాల నిర్వహణలో శాశ్వత పరిష్కారాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని బిజెపి జిల్లా నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని జంగంగుట్ట డంపింగ్ యార్డ్‌లో ఇటీవల కాలంగా వ్యర్థాల కాల్చివేత పెరుగుతుండటంతో సమీప కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బుధవారం కూడా అక్కడ నుంచి ఎగిసిన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపించి ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ప్లాస్టిక్ కాల్చే సమయంలో వెలువడే విషపూరిత వాయువులు గాలిలో కలిసి శ్వాస సంబంధిత సమస్యలకు దారితీస్తున్నాయని స్థానికులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఇక డంపింగ్ యార్డ్‌లో తరచుగా చెలరేగుతున్న మంటలు కొన్నిసార్లు అదుపు తప్పి సమీప వ్యవసాయ భూముల వరకు వ్యాపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. పొలాల్లో ఉన్న పంటలకు నష్టం వాటిల్లడంతో పాటు సాగు ఖర్చులు వృథా అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడంలేదని స్థానికులు అంటున్నారు. ఈ పరిస్థితులపై స్పందించిన బిజెపి నేత మల్గారి డా.వైభవ్ రెడ్డి.. ప్లాస్టిక్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయడం, అగ్ని ప్రమాదాలు నివారించేందుకు భద్రతా సిబ్బందిని నియమించడం, వ్యర్థాలను వేరు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించే విధానాలను అమలు చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# హాస్టల్ సమస్యలపై రోడ్డెక్కి నిరసన తెలిపిన పీజీ కాలేజ్ విద్యార్థులు

-మెనూ ప్రకారం పీజీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలి

-కొల్లాపూర్ పీజీ కళాశాల విద్యార్థులు



-కొల్లాపూర్ ఫిబ్రవరి 18 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న పీజీ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి సరిగా అమలు కావడం లేదని బుధవారం కొల్లాపూర్ ప్రధాన మెయిన్ రోడ్డు పై వంటసామానుతో కూర్చొని విద్యార్థులు నిరసన ను తెలిపారు. ఈ సందర్భంగా పీజీ కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ,కళాశాల ప్రారంభమై 4 నెలలు గడుస్తున్నా నేటికీ కళాశాల హాస్టల్ లో మెనూ అమలు కాకపోవడంతో పాటు, నాణ్యతలేని భోజనాన్ని అందిస్తున్నారని విద్యార్థి హాలో ప్రభుత్వంపై మండిపడ్డారు. గత నెల క్రితం మెనూ ను అమలు చేయాలని కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాతపూర్వకంగా ప్రిన్సిపల్ కి వినతిపత్రాన్ని అందజేసినప్పటికీ మెనూలో రెండు టిఫిన్స్ లను తొలగించడంతో పాటు విద్యార్థులకు సరైన భోజనం అందకపోవడంతో గత నెల 26న ఇద్దరమ్మాయిలు కుప్పకూలిపోవడం జరిగింది అని,మా సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలి కానీ సమస్యలు సృష్టించే విధంగా ప్రిన్సిపాల్ గారి తీరు ఉందని విద్యార్థులున్నారు. ఇలా అనేకసార్లు ప్రిన్సిపల్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ ఉపయోగం లేకపోవడంతో బుధవారం కళాశాల ముందు ఉన్న రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడం జరిగిందని విద్యార్థులు అన్నారు. ఆందోళనలో పోలీసులకు విద్యార్థులకు వాగ్వాదం జరిగింది అని తక్షణమే మెనూ ను ఏర్పాటు చేసి, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించి, హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విద్యార్థులు ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ఆది,పీజీ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు విలాస్, శివ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## పట్టా పొందిన సచిన్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్

తానూర్, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర): మండలంలోని ఉమ్రీ (కె) గ్రామానికి చెందిన పొలే సచిన్ పూణే విశ్వవిద్యాలయం నుండి ఆప్టోమెట్రీలో పట్టా పొందారు, ఈ సందర్భంగా సచిన్ తన తల్లిదండ్రులతో కలిసి ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు, సచిన్ కృషిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే, గ్రామీణ యువత వైద్య రంగంలో రాణించడం గర్వకారణమని కొనియాడారు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## మహిళా కౌన్సిలర్ల పట్ల అనుచితంగా ప్రవర్తించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



మందమర్రి,ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) : మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ నెల 17న కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్ల పట్ల అనుచితంగా ప్రవర్తించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజం పార్టీ నాయకులు నందిపాటి రాజు డిమాండ్ చేస్తూ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల పట్ల ఇటువంటి ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైనదే కాకుండా, మహిళల గౌరవాన్ని దెబ్బతీసే చర్యగా భావించబడుతుందని పేర్కొన్నారు. ఈ ఘటనపై మున్సిపల్ కార్యాలయంలోని సిసి ఫుటేజిని పరిశీలించి సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపరమైన, క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా, నియంత్రణ చర్యలు చేపట్టవలసిందిగా,మహిళా ప్రజాప్రతినిధుల భద్రత, గౌరవం కాపాడడం ఎన్నికల సంఘం, సంబంధిత అధికారుల బాధ్యతగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## చౌకర ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సివిల్ సప్లై డిటి షరీఫ్

బాన్సువాడ ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర). చౌక ధరల షాపును బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన సివిల్ సప్లై డిటి షరీఫ్. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామం లో సోషల్ ఆడిట్లో భాగంగా చౌక దరల దుకాణాన్ని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ షరీఫ్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలించి షాపులో ఉన్న బియ్యం బస్తాల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం చౌకధరల దుకాణాన్ని పర్యవేక్షించడానికి కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో గ్రామ సర్పంచ్ ఎల్లగొని కిష్టవ్వ, బంజ నాగభూషణం, అంగన్వాడి టీచర్, వినయరాణి, గ్రామ కార్యదర్శి భరత్, చిన్నంగి సాయిలు లను ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమం లో గిర్దావర్ సాయిలు, గ్రామ పెద్దలు ఎల్లగొని దిల్ రాజ్ గౌడ్, ఉపసర్పంచ్ బంజ భుషణం, రేషన్ డీలర్ గజవాడ ప్రమీల రమేష్, కారోబార్ సంజీవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విధాత సినిమాను ఆదరించండి

### మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 18 : తెలుగు వెలుగు సాహితీ వేదిక .జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ అధ్యక్షులు విశ్వకర్మ ముద్దుబిడ్డ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి చిత్ర నిర్మాతగా తీసిన సినిమా విధాత ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ పలు పోరాటాల రూపంలో విధాత అడుగు పెడతాడు తప్పు చేసిన వారిని శిక్షిస్తాడు పేదవారి పక్షాన బలహీనవర్గాల పక్షాన నిలబడతాడు అలాంటి గొప్ప సినిమా విధాత అని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ కొమురయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో విధాత సినిమా పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం మీరు మాట్లాడుతూ కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందించబడి ప్రేక్షకుల్లో స్ఫూర్తి నింపేలా ఉంటుందని ఇలాంటి చిన్న చిత్రాలకు తెలుగు రాష్ట్ర ల ప్రభుత్వాలు కూడా సహకారం అందించాలని ఈ సినిమా త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది చిత్రాన్ని చూసి ఆదరించి విజయవంతం చేయాలని వీరికి మీడియా మిత్రులు. ప్రేక్షకులు సపోర్ట్ చేయాలని చిత్ర యూనిట్ కి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చిత్తారి పద్మ రవీందర్.సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య,కౌన్సిలర్లు వాల సుప్రజ, గాదపాక రవీందర్, స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పందిళ్ళ శంకర్ తెలుగు వెలుగు సాహితీ వేదిక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్ బహుముఖ కళాకారులు నాదమునుల రామారావు గాయకులు చిట్టి దేవేందర్ రెడ్డి,రచయిత వేముల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో నెలవంక దర్శనం.. నేటి నుంచే రంజాన్ నెల ప్రారంభం



అల్లాదుర్గం ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభం కానుంది. సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు మతపెద్దలు తెలిపారు.అయితే రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందే.

బిప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్ర పండుగా భావించే రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానుంది. పవిత్ర మక్కా మసీదు నెలకున్న సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో రేపటి నుంచి అధికారికంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రకటించారు. అలాగే సౌదీ సుప్రీం కోర్టు కూడా రంజాన్ ప్రారంభాన్ని ధృవీకరించింది. భారత్ లో సౌదీ ప్రకటనను అనుసరిస్తారు కాబట్టి ఇక్కడ కూడా రంజాన్ మాసం ప్రారంభం అయినట్టుగా భావించవచ్చు. ఇక రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.మరోవైపు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉపవాసాలు పాటించే ఉద్యోగుల సౌకర్యార్థం సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకునేలా అనుమతి ఇచ్చింది. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ఈ మేరకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించింది. తాజా నిర్ణయంతో ఈ నెల 19వ తేదీ నుంచి వచ్చే నెల 20 వరకు ముస్లిం ఉద్యోగులు తమ విధులను సాయంత్రం 4 గంటలకే ముగించుకునే అవకాశం ఉంటుంది. ఇక ప్రభుత్వ నిర్ణయంపై ముస్లిం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి- మందమర్రి జిఎం



మందమర్రి,ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శేరీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయ మందమర్రి జిఎం రాధాకృష్ణ అన్నారు.మంగళవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి మైదానంలో తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలల జోనల్ క్రీడాపోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీల్లో మంచిర్యాల,బెల్లంపల్లి,మందమర్రి,లక్సెట్టిపేట,గోదావరిఖని, కాగజ్‌నగర్ జట్టు విద్యార్థులు సుమారు 800 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మందమర్రి జీఎం రాధాకృష్ణ డిప్యూటీ జిఎం అశోక్,మండల విద్యాధికారి రమేష్ రాథోడ్ హాజరయ్యారు.ప్రారంభ కార్యక్రమంలో నృత్యాలు ప్రధాన ఆకర్షణగాగా నిలిచాయి.జిఎం రాధా కృష్ణ క్రీడా పతాకాన్ని ఎగురవేసి,అన్ని బృందాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శేరీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయ తెలిపారు. విద్యతోపాటు విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు.గెలుపొందిన విద్యార్థులను చైతన్య పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ డివిజనల్ మేనేజర్ సదాశివరెడ్డి, మంచిర్యాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్ రెడ్డి, కరీంనగర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం రాజు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 15 రోజుల జైలు శిక్ష.

బాన్సువాడ ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర). డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో బుధవారం ఒకరికి బాన్సువాడ రెండవ తరగతి మెజిస్ట్రేట్ గోపాల్ 15 రోజుల జైలు శిక్ష 5000 రూపాయల జరిమానా విధించారు. బాన్సువాడ మండల కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీ కి చెందిన షేక్ .ఇస్మాయిల్ సన్నాఫ్ షాదుల్లా అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ లో రీడింగ్ 323 ఎం.జి, 179 ఎం జి డి డి 02 కేస్ మెజిస్ట్రేట్ విధించినట్టు బాన్సువాడ ఎస్ హెచ్ ఓ తుల శ్రీధర్ తెలిపారు. ఎవరైనా మద్యం తాగి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికి తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాన్సువాడ సిఐ తుల శ్రీధర్ మద్యం ప్రియుల ను హెచ్చరించారు.

# కుదేలవుతున్న కంది రైతులు

పురుగుమందులు, కూలీల ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ఒక్క ఎకరాకు పెట్టుబడి రూ.25,000--30,000 వరకు ఖర్చు అయిందని రైతులు ఇప్పుడు పెట్టుబడి కూడా తిరిగి రాక ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు తీర్చే పరిస్థితి లేక ఆందోళన చెందుతున్నారు.కొన్ని గ్రామాల్లో రైతులు పంటను నిల్వ ఉంచి ధరలు పెరిగే వరకు వేచి చూడాలని ప్రయత్నిస్తున్నా, గోదాముల సౌకర్యం లేకపోవడం మరో సమస్యగా మారింది. తక్షణమే ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు భరోసా కల్పించాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు స్పందిస్తూ రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిస్థితిని సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.దిగుబడి లేక ధరలు పతనం అవడంతో దిక్కులేని పరిస్థితి అంటూ కంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

## తెలకపల్లి లో ఇసుక మాఫియా హల్ చల్

తెలకపల్లి, ఫిబ్రవరి18(విజన్ ఆంధ్ర) మండల కేంద్రం మల్లెలమ్మ చౌరస్తా లోఇసుక మాఫియా హల్ చల్ చేస్తోంది ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి లోదుందుభి వాగు వద్ద ఇసుక మాఫియా ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేసుకొని అనుమతుల పేరుతో అడ్డగోలుగా టిప్పర్ల కొద్ది అక్రమంగా ఇసుక నింపుకొని తెలకపల్లి లోని మల్లెలమ్మ చౌరస్తాలో మంతనాలు చేసుకొని వివిధ ప్రాంతాలకు అడ్డదారుల గుండా రోజుకు అధిక సంఖ్యలో ఇసుక టిప్పర్లు తరలిపోతున్నాయి ఇసుక మాఫియా లోనే వర్గ విభేదాలు తలెత్తి ఆరోపణలు చేసుకుంటున్నారు మరోవైపు ఇసుక తరలింపు చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు అధికారులు ఇసుక మాఫియాను అడ్డుకోలేకపోతున్నారు కాగా ఇటీవల దాసర్లపల్లి సర్పంచి, ఉప సర్పంచి,ఆధ్వర్యంలో టిప్పర్ల ద్వారా కాకుండా ట్రాక్టర్ల ద్వారానే ఇసుక తరలించాలని కోరుతూ ఉప్పునుంతల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు అయినప్పటికీ ప్రతిరోజు ఇసుక టిప్పర్లు తరలిపోతుండడంతో ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.





# ఎస్జీటీ పోస్టుల కన్వర్షన్‌ను ఉపసంహరించుకోవాలి

### -టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) :ఉన్నత పాఠశాలలో హెచ్ఎయం, పీఈటీ పోస్టుల భర్తీ కోసం 2325 కీలకమైన ఎస్జీటీ పోస్టులను కన్వర్షన్ చేయటానికి చేసే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం సింగారెడ్డిపాలెం పాఠశాలలో సబ్ కమిటీ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..ఉన్నత పాఠశాలల అభివృద్ధి పేరుతో ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయటం తగదని అన్నారు. ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని ప్రమాదకరమైన ఆలోచనల ను ప్రభుత్వం విరమింపచేయాలని హెచ్చరించారు. జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించి ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులున్న చోట ఇద్దరు ఉపాధ్యాయులను 30 మంది ఉన్న చోట ముగ్గురు ను 30 కి పైగా ఉన్న చోట ప్రతీ తరగతి ఉపాధ్యాయుడు ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగుల హెల్త్ స్కీమ్ లను ప్రజలలో భాగస్వామ్యమైన ఉద్యోగస్తులకు నగదు రహిత కార్పోరేట్ వైద్యం ను అందించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను, పీఆర్సీ ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మండల అధ్యక్ష. కార్యదర్శులు గోవిందరావు. రామారావు, సబ్ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, చిన్నా. రవి. గణేష్, జ్యోతి, భాగ్యలక్ష్మి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కొంపల్లి పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

### నిర్వహణ పనుల దృష్ట్యా పలు ప్రాంతాల్లో గంటసేపు సరఫరా నిలిపివేత

కొంపల్లి, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): కొంపల్లి ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనులు చేపట్టనున్నందున ఫిబ్రవరి 19, 2026న పలు ప్రాంతాల్లో స్వల్ప కాలం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అసిస్టెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్) కొంపల్లి శ్రీనివాస్ తెలిపారు. వినియోగదారులు అసౌకర్యాన్ని సహకారంతో స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, 33 కేవీ లైన్‌పై నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో వివిధ 11 కేవీ ఫీడర్ల పరిధిలో నిర్ణీత సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఈ మేరకు దూలారి ధాని ఫీడర్ లో (మధ్యాహ్నం 12:00 నుండి 1:00 వరకు): పోచమ్మగడ్డ, హర్లిక్స్ గల్లి, శ్రీకాంత్ రెడ్డి గోదాంలు, వెంకట్ రెడ్డి గోదాంలు, హైవే రోడ్ ప్రాంతాలు ప్రభావితమవుతాయి చెప్పారు. ఎన్‌సిఎల్ ఫీడర్ పరిధిలో(మధ్యాహ్నం 3:00 నుండి 4:00 వరకు): తాజా హోటల్ రోడ్, సినీ ప్లానెట్ రోడ్, విజయశాంతి విల్లాస్ గల్లి, శివరెడ్డి గోదాంలు, ఎన్‌సిఎల్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా వెంసాయి ఫీడర్ పరిధిలో (మధ్యాహ్నం 3:30 నుండి 4:30 వరకు): న్యూ మార్క్ అపార్ట్‌మెంట్స్ రోడ్, కేవీఆర్ రోడ్, శ్వేత శుభం అపార్ట్‌మెంట్స్, ఎస్ రాయల్ మేడోస్ విల్లాస్ పరిసర ప్రాంతాలు ప్రభావితమవుతాయి తెలిపారు.
అలాగే, పెట్‌బషీర్‌బాగ్ ఉపకేంద్రం పరిధిలోని జీబీఆర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 12:00 నుండి 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అన్నారు. ఈ సమయంలో పీఎంఆర్ ఐచందిని షాపింగ్ ప్రాంతం నుండి హిల్టన్ సిగరెట్ ఫ్యాక్టరీ రోడ్ వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు.
విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు పూర్తయ్యగానే వెంటనే చేపట్టబడతాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ ఉపకరణాలను సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు.

# ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి: విద్యార్థినుల ఆందోళన

వెల్దండ/కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 18 ఫిబ్రవరి : వెల్దండ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల పాఠశాలలో ప్రిన్సిపాల్ వైఖరికి వ్యతిరేకంగా విద్యార్థినులు బుధవారం తీవ్ర ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్ స్వర్ణలత అసభ్యకరమైన మాటలతో తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, నాణ్యమైన భోజనం అందించకుండా పురుగులు ఉన్న అన్నం పెడుతున్నారని ఆరోపిస్తూ హైదరాబాద్--శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ... భోజనంలో పురుగులు కనిపించినప్పటికీ, అడిగితే వాటిని తీసేసి తినమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను ఎవరికైనా చెప్పినా తమను టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఫెస్టివల్ పార్టీ, ఫ్రెషర్ పార్టీ సందర్భాల్లో మైక్ ద్వారా అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల కార్యక్రమాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని కూడా తెలిపారు.
పురుగుల అన్నం తినడం వల్ల కొంతమంది విద్యార్థినులు అస్వస్థతకు గురవుతున్నారని, తమ ఆరోగ్యాలతో ప్రిన్సిపాల్ చెలగాటం ఆడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి, విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సమాచారం అందుకున్న ఎస్సై కురుమూర్తి పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మార్వో కార్తీక్ కుమార్, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఎస్సై కురుమూర్తి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అలీ, ఆర్ఐ శంకర్, పంచాయతీ కార్యదర్శి గిరి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, ఆనంద్, మట్ట విష్ణు, రామకృష్ణ, మట్ట భరత్, విద్యార్థి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన తెలంగాణ ప్రజా నాట్య మండలి ఆట పాట

నిజామాబాద్ ఫిబ్రవరి18:( విజన్ ఆంధ్ర ) ఏఐఎస్ఎఫ్ నాలుగవ రాష్ట్ర మహాసభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మొదటిరోజు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాయకులు పల్లె నర్సింహా ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల పట్ల చేస్తున్న కృషి, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, సెల్ ఫోన్ వాడకం వద్దు- చదువు ముద్దు, క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఆటపాటలతో ప్రదర్శించారు. ఈ కళాజాతకు విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఏఐఎస్ఎఫ్, విద్యార్థుల పై ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కళాజాతలో కళాకారులు రాము, విజయ్, ఎంకన్న, మంగ పాల్గొన్నారు.

## మర్కుక్ మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ –

మర్కుక్, ఫ్రిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పి ఎం శ్రీ )పాములపర్తి లో నిర్వహించారు. ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్, పాఠశాల కు చెందిన లింగ వర్షిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట విధ్యర్థి లింగ ఉజ్వల ద్వితీయ స్థానం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు చెందిన తుమ్మ చరణీ తృతీయ స్థానం పొందారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట రాములు, మర్కుక్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతి సైదా గారు, ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫణీంద్రుడు, పద్మా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్జ్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### – తండ్రి, కొడుకుకు తీవ్ర గాయాలు



జహీరాబాద్ ఫ్రిబ్రవరి 18 (విజన్ఆంధ్ర): ఝరాసంగం మండలం పరిధిలోని మాచునూరు శివారులో నిమ్జ్ రోడ్‌పై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జహీరాబాద్ వైపు బైక్‌పై వెళ్తున్న తండ్రి--కొడుకులను వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదగిరి (55), వినోద్ (35)లకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరికీ కాళ్లు, చేతులు విరిగినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడికక్కడే ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు వెంటనే అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కారు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, ఫిబ్రవరి 18 : (విజన్ ఆంధ్ర )జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను ఏమాత్రం సహించబోమని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా మన ఇసుక వాహనం (ఆన్‌లైన్) బుకింగ్ విధానం ద్వారా మాత్రమే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్‌లైన్ వే బిల్లులు లేదా అనుమతులు ఇవ్వకూడదని తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్ పర్మిట్‌లు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల సాలూర మండలంలో రెండు అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుబడిన ఘటనలను తీవ్రంగా పరిగణించి, సంబంధిత తహసీల్దార్ కు షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ కోరడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినచో సంబంధిత తహసీల్దార్, పోలీసు అధికారులు వెంటనే కేసు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని సూచించారు.

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమ ఇసుక రవాణాకు సహకరించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అక్రమార్కులకు సహకరించినా కఠిన చర్యలు చేపడతామని కరాఖండిగా తేల్చి చెప్పారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు ఘన సన్మానం



మిర్యాలగూడ, ఫిబ్రవరి 18,( విజన్ ఆంధ్ర) : మిర్యాలగూడ నూతన మున్సిపల్ చైర్ పర్సన్‌గా భాధ్యతలు స్వీకరించిన చిలుకూరి సుధ, బాలకృష్ణ దంపతులను బుధవారం పట్టణ పద్మశాలి సంఘం తరుపున ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో గజ మాలతో చైర్ పర్సన్ దంపతులను అభినందించి, సత్కరించారు.వారితోపాటు 14 వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి శ్రీనివాస్ ని కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ చరిత్రలో పద్మశాలి ఆడపడుచు చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జనరల్ స్థానం లో (బిసి)పద్మశాలి ఆడపడుచు కు చైర్మన్ గా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కు పద్మశాలీలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భం గా చైర్మన్ సుధ బాలకృష్ణ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, మిర్యాలగూడ ను మోడల్ సిటీ గా తీర్చిదిద్ది, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీర్చుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షుడు జెల్లా రాంబాబు, బావండ్ల పాండు, డాక్టర్ గుండు అంజయ్య, డాక్టర్ మిర్యాల కృష్ణయ్య,డాక్టర్ మనోహర్, అక్షిత, క్యామా వెంకటేశం, యర్రమాద దుర్గమ్మ, రాపోలు వెంకటేశ్వర్లు, బొల్లా లక్ష్మీనారాయణ, రావిరాల నాగేందర్, కోడి జనార్ధన్,మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, జెల్లా శ్రీనివాస్, జిల్లా ప్రభాకర్, మురళి, శ్రీను పట్టణ కమిటీ సభ్యులు స్టీరింగ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

### జిల్లా స్థాయికి ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ తాడిచెర్ల విద్యార్థులు





మల్హర్, ఫిబ్రవరి 18 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ కాటారం డివిజనల్ ఇంచార్జీ వి.కుమారస్వామి పర్యవేక్షణలో విద్యార్తులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఫిజికల్ సైన్స్ కాటారం డివిజనల్ ఇంచార్జ్ వి.కుమారస్వామి తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో 8 మరియు 9వ తరగతులకు చెందిన తాడిచెర్ల, పెద్దతూండ్ల, మల్లారం,వల్లెంకుంట,రుద్రారం, ఎడ్లపల్లి మోడల్ స్కూల్, కేజీబీవి మల్హర్ రావు మండలానికి చెందిన ఉన్నత పాఠశాలల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున ఈ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారని ఈ టాలెంట్ టెస్ట్ లో తాడిచెర్ల ఉన్నత పాఠశాలకు చెందిన బి.సిరిచందన, ఎండి శైలాని, పి.వర్ధిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొంది ఈ నెల 21 న జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మరియు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కుమారస్వామి, వెంకటేశ్వర్లు ను జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి అభినందించారు. జిల్లా స్థాయిలో సైతం ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## 10వ తరగతి పరీక్షల్లో అన్ని విద్యాసంస్థలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### -నాణ్యమైన డైట్ మెనూ అమలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 18, (విజన్ ఆంధ్ర): రానున్న పదవ తరగతి పరీక్షల్లో అన్ని విద్యాసంస్థలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ మండలం పర్వతగిరి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కురవి మండలం నేరేడ జడ్.పి.హెచ్.ఎస్ లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న విద్య బోధనలను స్వయంగా పరిశీలించారు. నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా విద్యా బోధనలు అందించాలని,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీయాలని ఉపాధ్యాయులకు సూచించారు.పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు శాతం పక్కాగా ఉండే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన డైట్ మెనూ అమలు చేయాలని సూచించారు, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ లపై పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు.అంతకుముందు పాఠశాల ఆవరణంలోని కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ మరుగుదొడ్లు తరగతి గదులు పరిశీలించారు.భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన సమయంలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థలను తనిఖీలు నిర్వహించాలనీ సూచించారు.

## యాద్గార్ పల్లి గ్రామాన్ని గ్రూప్ వన్ ట్రైనీల క్షేత్రస్థాయి పరిశీలన సన్మానించిన సర్పంచ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18,(విజన్ ఆంధ్ర) మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి లో ఈ మధ్యకాలంలో గ్రూపు – 1 లో సెలెక్ట్ కాబడిన ట్రైనీ డిఎస్పీ లు ఆశా మనీష్, బొప్పిడి లలిత లహరి, చింతా రాహుల్,పాపినేని అఖిల్,కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ రెడ్డిబోయిన మేరీ గోల్డ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి లు ఫీల్డ్ విజిట్ లో భాగంగా యాద్గార్ పల్లి గ్రామాన్ని గత రెండు రోజులుగా సందర్శించడం జరిగింది. గ్రామంలో ప్రతి డిపార్ట్మెంట్ వారిగా పేదవారికి అందవలసిన వివిధ సంక్షేమ పథకాల గురించి వివరాలు తెలుసుకున్నారు. పల్లెటూరి జీవన శైలి, ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వారిని బుధవారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహా సిల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రమేష్,గ్రామ కార్యదర్శి విజయ్,హెడ్మాస్టర్ లావురి బాలు,వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత..

**- రామాలయ అభివృద్ధికి రూ.5 లక్షలు విరాళం అందించిన పెద్దోళ్ల దయాకర్**

చేవెళ్ల,ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని రామాలయం మరింత అభివృద్ధి చెందేందుకు నా వంతు సహకారం అందిస్తున్నానని 10వ వార్డు కౌన్సిలర్ పెద్దొళ్ల దయాకర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధి దామరగిద్దలోని రామాలయ అభివృద్ధికి 10వ వార్డు కౌన్సిలర్ పెద్దొళ్ల దయాకర్ బుధవారం రూ.5 లక్షలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దొళ్ల దయాకర్ మాట్లాడుతూ రామాలయం గ్రామ ప్రజల భక్తి విశ్వాసాలకు కేంద్రబిందువుగా నిలుస్తోందన్నారు. ఆలయ అభివృద్ధి జరిగితే భక్తులకు మరింత సౌకర్యాలు కలుగుతాయని, భవిష్యత్తులో కూడా అవసరమైతే తన సహకారం కొనసాగుతుందని తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, దామరగిద్ద గ్రామస్తులు కౌన్సిలర్ దయాకర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించినందుకు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు శివునిపల్లి విద్యార్థులు

స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా కేంద్రంలోని క్రిస్టన్ పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ సీనియర్ పురుషుల మరియు మహిళల విభాగం క్రీడాకారుల ఎంపిక లలో స్టేషన్ ఘన్ పూర్ మునిసిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ శివునిపల్లి పాఠశాలకు చెందిన 5 గురు విద్యార్థులు క్రీడా ప్రతిభను కనబరిచి తెలంగాణ సీఎం కప్ 2వ ఎడిషన్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ తెలిపారు. ఎంపికైన వారిలో గుగులోతు మధుసూదన్ 10 వ తరగతి, చిక్కుడు మణికంఠ 10 వ తరగతి, సుంకరి రుత్విక్ 9 వ తరగతి ,గుర్రం నాని 8 వ తరగతి. మహిళల విభాగంలో బానోతు హర్షవర్ధని 9వ తరగతి విద్యార్థులు ఉన్నారు. ఈ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈనెల 20 నుండి 23 వరకు మెదక్ జిల్లాలోని డిఎస్ ఏ స్టేడియంలో జరుగుతాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి తెలిపారు. ఈ



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాధిక, పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు జొన్నల రాజేశ్వర్, యంజాల ప్రభాకర్, నాగ బండి వెంకట్ రామ్ నరసయ్య, క్రీడా పోషకులు గోలి రాజశేఖర్, పాలకుర్తి సోమశేఖర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కలెక్టర్‌ను కలిసిన ట్రెసా బృందం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,(విజన్ ఆంధ్ర) : రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు ట్రెసా మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సునీల్ రెడ్డి,కార్యదర్శి ఫిరోజ్ లు కలిసి వినతిపత్రం ను అందజేశారు.
గత వారం సీసీఎల్ ఏ కార్యాలయం నుండి జారీ చేయబడిన మెమో ప్రకారం రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపి వేయాలని ఆదేశాలు జారీ అయ్యాయని, మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న సుమారు 6 గురు టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయ న్నారు. టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ట్రెసా ప్రతినిధులను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ అంశంపై ట్రెసా నాయకత్వం బృందంతో కలిసి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో కాలంగా రెవెన్యూ శాఖలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వీరిలో చాలా మంది



వయోపరిమితి దాటిపోయినందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అర్హత కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని వివరించి వారిని కొనసాగించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ట్రెసా బృందం కోరారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సీసీఏ ఎల్ కి పంపుతామన్నారు.

# కాగజ్ నగర్‌లో రాజకీయ వేడి

**-ప్రజలందరు బి ఆర్ ఎస్ నుండి విముక్తి కోరుకున్నారు**

**-మున్సిపల్ చైర్మన్ కు మేము బాజ్వాత గా కాంగ్రెస్ కి మద్దతు తెలిపినాం**

**-ప్రెస్ మీట్ లో సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు**

**-డబ్బులకు అమ్ముడుపోను ఆరోపణలు రుజువులతో చేయాలి -శివ గౌడ**

కాగజ్ నగర్ ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర): కోమరంభీం జిల్లా కాగజ్‌నగర్ కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికలు జరిగి చైర్మన్ ఎన్నిక ముగిసిన కూడా కాగజ్ నగర్ లో రాజకీయ వేడి తగ్గలేదు.మంగళవారం రోజున జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికకు బీజేపీ రెబల్ అభ్యర్థి గా డా. కొత్తపల్లి అనిత బి ఆర్ ఎస్ కౌన్సిలర్ ల మద్దతు తో ఎన్నికయ్యారు. మంగళవారం మీడియా తో మాట్లాడుతూ ఎమ్మెల్యే హరీష్ బాబు మమ్మల్ని మోసం చేశారు అని అనిత అన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పత్రిక సమావేశం లో ప్రజలందరు బిఆర్ఎస్ నుండి విముక్తి కావాలనే నిర్ణయించుకున్నకున్నారు. కాబ్బట్టే ఓటర్లు ఈ సారి బిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరు చైర్మన్ కావద్దని నిర్ణయం తీసుకున్నారు కాబ్బట్టే మెజారిటీ ఇవ్వలేదు. బిజెపి పార్టీ కి అనుకున్నంతగా మునిసిపల్ కౌన్సిలర్ సీట్లు రాలేదు కేవలం 5 సీట్లు ఇచ్చి చైర్మన్ చేయమంటే ఎలా 15 కౌన్సిల్ సీట్లు వస్తాయనే నమ్మకం తోనే హిందువులను చైర్మన్ చెస్తామని హామీ ఇచ్చాము కాగజ్‌నగర్ ప్రజలే మాట నిలపెట్టుకోలేదు దాపరికం లేకుండా బాజప్తుగా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ షాహినా సుల్తానా ఓటు వేసిన మాట వాస్తవం అని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు చైర్మన్,వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నిక సందర్భంగా ఒకే విషయంపై తాను దృష్టి పెట్టినట్లు తెలిపారు. కేవలం బిఆర్ఎస్ కబంధహస్తాల నుండి కాగజ్ నగర్ మున్సిపాలిటీని విడిపించడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థికి తాను ఓటు వేయడం



జరిగిందని తెలిపారు. తాను అడ్డుగోడలా నిలబడకపోతే బిఆర్ఎస్ చేతికి కాగజ్ నగర్ మున్సిపాలిటీ వెళ్లేదని, గతంలో జరిగిన అరాచకాలు కబ్జాలు మళ్లీ మళ్లీ పునరావృతం అయ్యేవి అని తెలిపారు. కేవలం ఇదే లక్ష్యంతో తాను పనిచేసినట్లు తెలిపారు. పార్టీని గాని, వ్యక్తిని గాని , మతాన్ని గాని తాను చూడలేదని, చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి మరియు వైస్ చైర్మన్ గా బిజెపి అభ్యర్థి గెలవడంతో బిఆర్ఎస్ కు పూర్తిగా మున్సిపాలిటీలో అవకాశం లేకుండా చేశామని తెలిపారు.ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా , తాయిలాలిచ్చినా వాటిని జయించి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అరాచకం లేకుండా చేశామని తెలిపారు. తాను మున్సిపల్ ఎన్నికల సందర్భంగా హిందూ మహిళను చైర్మన్ చేస్తామని హామీ ఇచ్చామని, కానీ బిజెపికి వచ్చిన ఐదు సీట్లతో అది సాధ్యం కాలేదని తెలిపారు. గత ఎన్నికల్లో 22 సీట్లు వచ్చిన బీఆర్ఎస్ కు ఈసారి 11 సీట్లకే పరిమితం చేసి ప్రజలు తిరస్కరించారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వైస్ చైర్మన్ విషయంలో పార్టీని చూడలేదని చెప్పారని, తాను అదే ఒరవడిలో భాగంగా చైర్మన్ అభ్యర్థి విషయంలో పార్టీని చూడలేదని అన్నారు. భాజప తాను చెయ్యి ఎత్తి ఓటు వేసిన విషయాన్ని ప్రజలందరూ గమనించారని, లోపాయికారి ఒప్పందం చేసుకోవాల్సిన అవసరం తనకు ఏమాత్రం లేదని తెలిపారు.కాంగ్రెస్ బిఆర్ఎస్ పొత్తుతో ఎన్నో మున్సిపాలిటీలను చేజిక్కించుకున్నారని అలాగే బిఆర్ఎస్ ఎంఐఎం పొత్తుతో కూడా చాలా మున్సిపాలిటీలను గెలిచారని తెలిపారు.ఎంఐఎం మద్దతుతో వైస్ చైర్మన్ గా ఎన్నికైన డా.అనిత చేసిన ఆరోపణలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. హిందువులపై సవతి తల్లి ప్రేమ ఒలక బోస్తున్న కోనేరు కోనప్ప గతంలో ఎన్నడూ హిందువులకు అవకాశం ఇవ్వలేదని, ఇప్పుడు ఓడిపోయే పరిస్థితుల్లో ఒక హిందూ మహిళను చైర్మన్ గా ప్రొజెక్టు చేసి వారిని కూడా మోసం చేశారని తెలిపారు.ప్రజలకు తానేంటో తెలుసని, కోనప్ప లాగా డబుల్ గేమ్ నాటకాలు ఆడాల్సిన అవసరం లేదని, అభివృద్ధి విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని తెలిపారు. కేవలం అంశాల వారీగా తాను మద్దతు తెలిపానని, తాను పక్కకు తొలిగితే టిఆర్ఎస్ అరాచకాలతో కాగజ్ నగర్ పట్టణం మళ్లీ అల్లకల్లోలం అవుతుందనే ఉద్దేశంతో ముందుకు వెళ్లామని అన్నారు.

**-డబ్బులకు అమ్ముడుపోను ఆరోపణలు రుజువులతో చేయాలి: శివ గౌడ్**

కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా 21వ వార్డు సభ్యురాలు దూసరి కృష్ణవేణి హాజరు కాకపోవడంపై వారి తనయుడు శివ గౌడ్ బుధవారం స్థానిక హనుమాన్ ఆలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల రోజున తాము డబ్బులు తీసుకుని హాజరు కాలేదన్న ప్రతిపక్ష నాయకుల ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను ఎప్పుడూ డబ్బులకు అమ్ముడుపోనని స్పష్టం చేశారు. ఆరోపణలు చేసే వారు ఆధారాలతో మాట్లాడాలని, లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని అన్నారు.అలాగే తన ఘన విజయానికి సహకరించిన 21వ వార్డు సభ్యులకు, వ్యాపారవేత్తలకు మరియు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు గారి నాయకత్వంలో తమ వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.



## 34 వ వార్డు కౌన్సిలర్‌ని సన్మానించిన సీనియర్ జర్నలిస్ట్ దంపతులు

గద్వాల ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో గద్వాల మున్సిపాలిటీ 34 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి జయలక్ష్మి పై బిజెపి అభ్యర్థి గెలుపొంది విజయం సాధించిన బండల గొల్ల రామాలక్ష్మి సాయిబాభలకు సన్మానం చేసి అభినందించిన కె రవికుమార్ దంపతులు వారితో మాట్లాడుతూ మీ విజయం మరువలేనిదని, ఈ విజయం వెనుక ఎంతగానో పోరాటం చేసిన మీ అబ్బాయి బండల గొల్ల పాండు కృషి ఎంతో ఉందని, పాండు మిత్రులు అడుగడుగునా ప్రతీ ఒక్కరి కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ సందర్భముగా వారికి మరీ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌ను సత్కరించిన ఉర్దూ అకాడమీ చైర్మన్

బోధన్, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి దంపతులను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ ఘనంగా సత్కరించారు. పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో ఆమెను కలిశారు. నూతనంగా బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మోయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

## నిర్దోషులపై కేసులు ఎందుకు? అక్రమ అట్రాసిటీ కేసులు ఎత్తివేయాలంటూ ఆర్యవైశ్యుల బంద్

ల్యాకుర్తి (విజన్ ఆంధ్ర), 18 ఫిబ్రవరి : ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో కొంతమంది బీఆర్ఎస్ కార్యకర్తలు చైర్మన్ పత్యానాయక్ ఆస్పత్రిపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఆ సంఘటన సమయంలో అక్కడ లేని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కౌన్సిలర్ పాపిశెట్టి రామకృష్ణలపై అక్రమంగా అట్రాసిటీ కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ బుధవారం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేసి ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లిన మహాసభ నాయకులు, అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహాసభ నాయకులు గంధం ప్రసాద్, శివాలయం శ్రీనివాస్, గంప శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ కక్షసాధింపులో భాగంగానే నిర్దోషులపై కేసులు నమోదు చేశారని



ఆరోపించారు. వెంటనే కేసులను ఉపసంహరించుకొని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పూరి రమేష్, ఇరువెంటి రమేష్ దోంతు శ్రీను, దాచేపల్లి మనోహర్, హరీష్, , మాచి పెద్ది రవి, తిరుపతయ్య, సామల నరసింహ, రవి, ప్రభాకర్, తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన నేతలు

చేవెళ్ల,ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు నగరంలోని వారి నివాసంలో బుధవారం వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి బిఆర్ఎస్ పార్టీ పటిష్ఠతకు పాటుపడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియపర్చేలా పనిచేయాలని సూచించారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, నాయకులు, కార్యకర్తలు నిశ్చింతగా ఉండి, బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో దేవునిఎర్రవల్లి వార్డు బీఆర్ఎస్ నాయకులు బస్వేపురం శ్రీశైలం, శ్రీనివాస్, మహేందర్, మాజీ సర్పంచ్ శ్యామలయ్య, పాండు, ఇబ్రహీంపల్లి వార్డు నుంచి మహ్మద్ జాహెద్, మాజీ సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి, మైనార్టీ నాయకులు ఉన్నారు. అదేవిధంగా 7వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్‌గా విజయం సాధించిన కుర్వ మంగమ్మమల్లేశ్ బుధవారం మాజీ మంత్రి సబితారెడ్డిని



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి కౌన్సిలర్ కుర్వ మంగమ్మమల్లేశ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.

### విక్రయించిన పాత మోటర్లు ఇనుప సామాను, తిరిగి గ్రామపంచాయతీకి

## గ్రామపంచాయతీ మోటార్ల విక్రయం...

**ఎంపీడీవో కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన వార్డు సభ్యురాలి భర్త..**

**తిరిగి వాపస్ తీసుకొచ్చిన పంచాయతీ కార్యదర్శి..**

విజన్ ఆంధ్ర :శంకరపట్నం:

ప్రభుత్వంకు చెందిన సొమ్మును గ్రామపంచాయతీ లో నిలువ ఉన్న చెడిపోయిన విద్యుత్తు మోటార్లు ఇతర సామాగ్రిని పాలకవర్గం తీర్మానం మేరకు విక్రయించగా, ఒకటో వార్డు సభ్యురాలు భర్త ఎంపీడీవోకు ఫిర్యాదు చేయగా తిరిగి వాపస్ తెప్పించిన పంచాయతీ కార్యదర్శి వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకర పట్నం మండలం తాడికల్ గ్రామపంచాయతీ కి చెందిన పాత చెడిపోయిన విద్యుత్ మోటార్లు, ఇతర సామాగ్రి పేరుకు పోయి ఉండడంతో ఇనుప సామాను నిల్వ ఉండడంతో విష పురుగులు ఇనుప సామాను తినేందుకు గ్రామపంచాయతీలోకి ప్రవేశిస్తాయని భయంతో, పాలకవర్గం తీర్మానం మేరకు విక్రయించేందుకు నిర్ణయించుకున్నారు. గ్రామపంచాయతీ తీర్మానం చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి హైమ ఉన్నతాధికారులకు నివేదించకపోవడంతో సమాచారం తెలుసుకున్న ఒకటవ వార్డు సభ్యురాలు కర్నాల సౌజన్య భర్త రంజిత్ శంకరపట్నం ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా స్పందించిన ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి హైమను ఫోన్ లో వివరణ కోరగా గ్రామపంచాయతీ తీర్మానం చేయడం జరిగిందని ఎంపీడీవోకు నివేదించడంతో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామపంచాయతీ తీర్మానంతో ప్రభుత్వ సామాన్లను విక్రయించరాదని ఎంపీడీవో సూచించగా వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి హైమ విక్రయించిన పాత ఇనుప సామాను పూర్తిగా తిరిగి వాపస్ తెప్పించి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిల్వ ఉంచారు. సామాను విక్రయం పై ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ న వివరణ కోరగా ఒకటవ వార్డు సభ్యురాలు సౌజన్య భర్త రంజిత్ గ్రామపంచాయతీ పాత ఇనుప సామాను విక్రయించినట్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది వాస్తవమేనని, పంచాయతీ కార్యదర్శి హైమాను వివల కోరగా గ్రామపంచాయతీ తీర్మానం మేరకు పాత ఇనుప సామాన్లు విక్రయించడం జరిగింది. ఎంపీడీవో ఆదేశం మేరకు సామాను తిరిగి వాపస్ తెప్పించి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి హైమా వివరణ ఇచ్చారు. రాజకీయ కక్ష సాధింపుతోనే కావాలని గ్రామపంచాయతీ ఇనుప సామాను చెడిపోయిన సామాను విక్రయాలను రాద్ధాంతం చేస్తున్నారని, గ్రామపంచాయతీ తీర్మానం చేసి పాత చెడిపోయిన ఇనుప సామాను విక్రయించడం జరిగిందని గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత తిరుపతి వివరణ ఇచ్చారు.

## పారిశుద్ధ్యం లోపించిన దృశ్యం

**కేశవపట్నంలో పారిశుద్ధ్యం లోపించింది...**

**నివాస గృహాల వద్ద పందుల స్వైర విహారం..**

**పట్టించుకోని పాలకవర్గం...**

**కాలనీవాసుల ఆరోపణ...**

పారిశుద్ధ్యం లోపించి కాలనీవాసులకు ఎలాంటి రోగాలు ప్రభలుతాయని ఆ కాలనీ వాసులు ఆందోళన చెందుతున్న ఘటన కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కేశవపట్నం లోని ఒకటి, రెండు, వార్డుల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడారు. కేశవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో రెండవ వార్డులో పారిశుద్ధ్యం లోపించి దుర్గంధం వెదజల్లుతుందని, చెత్త చెదారం నిల్వయ్ పారిశుద్ధ్యం లోపించడంతో పందులు చేరుకొని కాలనీవాసులకు మరింత ఇబ్బందులకు ఉరిచేస్తున్నాయని పందులు కాలనీలో నిల్వ ఉన్న చెత్త చెదారని చిల్లం కళ్లెం చేయడంతో అందులోనుండి వచ్చే దుర్వాసనతో గాలి కలుషితమై, కాలనీవాసులకు వింత రోగాలు ప్రభలే ప్రమాదం ఉందని, గ్రామపంచాయతీ పాలకవర్గానికి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉద్యోగులకు తెలియజేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిల్వ చెత్త చెదారాన్ని తొలగించేందుకు పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టి కాలనీవాసులను రోగాల బారిన పడకుండా ఆదుకోవాలని కోరుతున్నారు.



## ఆర్థిక సాయం అందజేత



చిట్యాల ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపాలిటీ లో పదో వార్డుకు చెందిన దాసరి పద్మ గత కొద్దిరోజులు అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వైద్య ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిలువేరు శేఖర్,దాసరి వెంకటేశం, కంభంపాటి సతీష్,తీగల కిరణ్, మంచాల గణేష్,జడల సుమన్, అమరోజు మదన్,దాసరి బిక్షం, దాసరి స్వామి,అనిమల పరమేష్, దాసరి గోపాల్,భూపతి హరిబాబు, దేశట్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

### -మళ్ళీ కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలి యువ నాయకులు తలారి శ్రీనివాస్

అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర ): వట్ పల్లి మండలం భూత్కూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల యువ నాయకులు తలారి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు వినోద్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకులు తలారి శ్రీనివాస్ మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారాని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నగేష్,గ్రామ యువ నాయకులు సందీప్ ,రాజు ,నగేష్ ఆంజనేయులు ,అశోక్ ,కాడయ్య,మోష ,సాబేర్ పాషా,గ్రామ యువ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి దేవాలయంపై శంకు చక్రాల స్థాపన

చిట్యాల ఫిబ్రవరి18(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో బుధవారం నాడు శ్రీ శ్రీ శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి దేవాలయం లో హోమము,దేవాలయంపై శంకు చక్రాల స్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకు చక్రాల దాత,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం పద్మ దంపతులు ఆలయ చైర్మన్ ఓర్సు రాజకుమార్ దంపతులు పాల్గొన్నారు అనంతరము మాట్లాడుతూ భూ సమేత తిరుమల నాద స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరుమడ్ల,చిన్నకాపర్తి,పిట్టంపల్లి, తాళ్ల వెల్లంల సర్పంచులు సాగర్ల భాను శ్రీ బిక్షం,ఆవుల సుందర్ యాదవ్,అందే రాములు, జోగు సురేష్ మాజీ ఎంపీటీసీ ముద్దసాని నీతా రమణారెడ్డి,ఉపసర్పంచ్ సైదులు,డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ నరసింహ,చల్లమల్ల మసూద్ రెడ్డి,జిల్లా నరసింహ, యాదయ్య,సాగర్ల నవ్య శ్రీ, నాగరాజు ,మర్రి హరీష్ రెడ్డి,జిల్లా ప్రశాంత్,ఎద్దుల అజిత్ రెడ్డి, తెలుసూరి సైదుల, నూతి వెంకటేశం,కిరణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తరగతులతో ఉత్తమ ఫలితాలు సాధ్యం

### - ప్రత్యేక తరగతులతో ఉత్తమ ఫలితాలు సాధ్యంలి

### -పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ రాహుల్ రాజ్ సూచన

కౌడిపల్లి ఫిబ్రవరి 18( విజన్ ఆంధ్ర) పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం కౌడిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు.

ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ, ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈసారి పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.

మధ్యాహ్న భోజనంలో నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, పోషకాహారంతో కూడిన ఆహారం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య అందించేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తోందన్నారు.

కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరరావుకు ఘన నివాళులు

చిట్యాల ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం నేరడ గ్రామ కార్యదర్శి మేకల వెంకటేశ్వరరావు గత కొద్దిరోజుల క్రితం గత కొద్దిరోజుల క్రితం ఆరోగ్యంతో మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేష్ ఉపసర్పంచ్ మహేందర్. అనంతరం గ్రామ కార్యాలయం నేరడ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి అకస్మాత్తుగా మరణించి దూరం కావడం చాలా బాధాకరమని అన్నారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కారోబార్ ముషం శ్రీనివాస్, వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోతరాజు కుంటను పునరుద్ధరించాలి: లోడంగి శ్రవణ్ కుమార్

చిట్యాల ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర); పోతరాజు కుంటను పునరుద్ధరణ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలోని పోతరాజు కుంటను బుధవారం నాడు సిపిఐ ఆధ్వర్యంలో పరిశీలించి అనంతరం మాట్లాడుతూ కుంటలో మున్సిపాలిటీ కి చెందిన చెత్తను డంపింగ్ చేయడం మూలంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడంతో జాతీయ రహదారి పై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు.జాతీయ రహదారిపై అధికారుల నిర్లక్ష్యం మూలంగా నిత్యం వాహనదారులకు పలు ప్రమాదాలు గురి కావడం జరుగుతుంది.తక్షణమే జాతీయ రహదారి పనులను వెంటనే పూర్తి చేసేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్,సహాయ కార్యదర్శి జిల్లా సత్యం,పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్,నాయకులు దేశ గాని బాలరాజు,గుండాల సత్తయ్య, పి దేవేందర్,ఏళ్ళ రవి, కృష్ణ,మెండ నరసింహ,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

### -ఐజీలు, అక్రమాలకు తావు కల్పిస్తే కఠిన చర్యలు

### - సమన్వయక సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, ఫిబ్రవరి 18 : ( విజన్ ఆంధ్ర) పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రతీరోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24,542 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎస్సెస్సి పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 24,399 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా, 143 మంది ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం 144 ఎగ్జామినేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని అన్నారు.

అదేవిధంగా ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు, ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 19,299 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 17,664 మంది కలుపుకుని మొత్తం 36,963 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరు కానున్నారని వివరించారు. విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్ష ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో నియమించాలని, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండాలని, పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు లోనవకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు.

ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం అయినందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎంతో అప్రమత్తంగా ఉంటూ, పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు ఎంతో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని, విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరీక్షల నిర్వహణలో ఏ దశలోనూ పొరపాట్లకు అవకాశం కల్పించవద్దని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, అవకతవకలకు తావు కల్పించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏసీపీ మస్తాన్ అలీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హెల్మెట్ దరఖాస్తుకు నేడే ఆఖరి రోజు -మచ్చా



అనంతపురం ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): అర్హులైన జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిని కొరకు వారి పేర్లను నమోదు చేసుకోవడానికి నేడు అనగా 19వ తేదీ గురువారం సాయంత్రం లోపల మాత్రమే అవకాశం ఉంటుందని కావున ప్రతి జర్నలిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ అనే నిబంధనకు లోబడి, ప్రమాదాలు జరగకుండా ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని ఒక ప్రధాన ఉద్దేశంతో ఈ ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. కావున జిల్లాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న అంకుశం పత్రిక కార్యాలయంలోనైన లేదా క్రింద కనపరిచిన నంబర్లకైనా సంప్రదించి ఈ ఉచిత హెల్మెట్ పంపిణీ కొరకు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. (9849 152149, 738695866 ) నమోదు చేసుకున్న ప్రతి జర్నలిస్టుకు ఒక క్రమ సంఖ్య ఇవ్వడం జరుగుతుందని ఆ సంఖ్య ఉన్నవారికి మాత్రమే ఈ ఉచిత హెల్మెట్ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని మచ్చ రామలింగారెడ్డి జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ పంపిణీ కార్యక్రమం ఎప్పుడు అనేదే త్వరలోనే పూర్తి వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని స్పష్టం చేశారు.

# పదవి విరమణ అభినందన సభ

**-పదవి విరమణ పొందిన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు బీడీల సరస్వతి**



అందోల్ /మెదక్ ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర ): రేగోడు మండలంలోని ప్రాథమిక పాఠశాల కొత్వాల్ పల్లిలో పిఆర్టియూ రేగోడ్ మండలశాఖ ఆధ్వర్యంలో అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు అంజుబాబు,రాజు సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు బీడీల సరస్వతి పదవి విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిగా మెదక్ జిల్లా విద్యాధికారిణి విజయ హాజరై సరస్వతి తన 36 ఏళ్ల ఉద్యోగ సర్వీస్ నందు ఉపాధ్యాయ వృత్తిలో 36 తరాలను దేశ నిర్మాణానికి అందించారని కొనియాడారు.సరస్వతి ఒకే పాఠశాలలో 10 సంవత్సరాలుగా అందరి మన్ననలు పొందుతూ, పిల్లలతో మమేకమై పనిచేయడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. రేగోడ్ వంటి విద్యాపరంగా మారుమూల ప్రాంతంలో 10 సంవత్సరాలుగా తన తోటి ఉపాధ్యాయులతో, మండల సిబ్బందితో ఆప్యాయంగా ఉంటూ అందరికీ పెద్ద దిక్కుగా ఉండే సరస్వతి బుధవారం పదవి విరమణ పొంది మనందరికీ వారి సేవలు దూరం కావడం చాలా బాధపడవలసిన విషయమని అన్నారు.తన శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మండలంలోని ప్రతి ఉపాధ్యాయులు కూడా ఇంత సీనియర్ ఉపాధ్యాయురాలి నడవడిక బాటలో నడిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మేడం గారిని సన్మానిస్తూ శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి గురునాథ్ సార్, రేగోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుశీల మేడం, గజవాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ ప్రసాదరావు, జగిర్యాల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ సార్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ కుమార్, పిఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి కృష్ణ,పిఆర్టియు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,రేగోడు మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు, కొత్వల్ పల్లి పాఠశాల ఉపాధ్యాయులు మోహన్, వెంకటేష్, మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది శ్వేతా, సిద్దు సిఆర్పి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

**-నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ... అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన**

**-పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం**

**-ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం**

ముంబయిః గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్సెట్లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్(క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.

మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ××ు, ××ఐ, ××ూజ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ (ూూ+) సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (+జజం) మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు.

కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను జుఖ=జు, ూఖ=జు, =ూ=జు జోన్లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (జుఖ=జు)గా ప్రకటించగా, ూ==, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ (===) మధ్య ప్రాంతాన్ని ూఖ=జు జోన్గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి "చైనా +1" ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు.

తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8% లేదా దాదాపు 25% గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. అదేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ూ==, === మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వాతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ జుఖ=జు ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా జుఎల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే జుఎ తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా (నీణ=ూూ) రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# మాత శిశు కేంద్రం భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

సూర్యాపేట, ఫిబ్రవరి18 (విజన్ ఆంధ్ర): మాత శిశు కేంద్ర భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం సూర్యాపేట మాత శిశు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కోదాడలో నవజాత శిశువును వదిలేసిన ఘటనపై జిల్లా కలెక్టర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆడ శిశువులను పుట్టగానే వదిలేయడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు.. సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఉయ్యాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైతే పిల్లలను వద్దనుకుంటారో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో శిశువును ఉంచాలని సూచించారు.కోదాడలో నవజాత శిశువును కాపాడిన ఏఎన్ఎం ను కలెక్టర్ అభినందించారు. వచ్చే నెలలోపు మాత శిశు కేంద్రం పైన నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.. వచ్చే వారం మరోసారి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.మాత శిశు కేంద్రంలో కావాల్సిన ఎక్యూప్ మెంట్ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.సిబ్బంది సమయపాలన పాటించాలని నిత్యం హాస్పిటల్ లో రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ,సి.ఎస్.ఆర్ఎమ్ఓ జనార్దన్ రెడ్డి, డాక్టర్స్, డిడబ్ల్యూఓ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ జయంతికి తరలి రండి

## -- భాగ్యనగర్ సర్పంచ్ హీరాలాల్



కారేపల్లి,ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) జగద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి అందరూ తరలిరావాలని భాగ్యనగర్ తండా సేవాలాల్ జయంతి నిర్వహణ కమిటీ అధ్యక్షులు,ఆ గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ కోరారు.భాగ్యనగర్ తండాలో బుధవారం సర్పంచ్ మాట్లాడుతూజగద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు, నియోజకవర్గ స్థాయి అధికారిక కార్యక్రమం ఈనెల 21 న శనివారం ఉదయం 10 గంటలకు సింగరేణి మండలం,సింగరేణి తహసీల్దార్ కార్యాలయ సమీపంలో గల ఖాళీ స్థలం లో ఏర్పాటు చేశామన్నారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో అందరూ విచ్చేసి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హీరాలాల్ కోరారు.

# వెల్మకన్న వసురం తండాలో పాఠశాల ప్రహరీ గోడకు భూమి పూజ

కొడిపల్లి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర ). వెల్మకన్న వసురం తండాలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుమ్మరి శివలీల సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు ప్రహరీ గోడ నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చౌదరి పేట ప్రభు వార్డు సభ్యులు శత్రు నాయక్, గణేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవి సాగర్, బొడ్డ అశోక్, నాగరాజు, సాయి గౌడ్, రజాక్, గోపాల్, మాన్య రాజు, రమేష్, శీను, విటల్, భాస్కర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ మహిళపై దాడి చేసిన సర్పంచ్ ని అరెస్ట్ చేయాలి

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, మంత్రికి వినతి



నిర్మల్ : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం బోరిగాం గ్రామానికి చెందిన అమాయక ఆదివాసీ మహిళ పోతరాజు చిన్నమ్మపై అమానుషంగా దాడి చేసిన సర్పంచ్ మల్లికార్జున రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ బాధితులు, ఆదివాసీ సంఘాల నాయకులు గళమెత్తారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్యను, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. డీఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, నిర్మల్ ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం, తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఈ ప్రతినిధి బృందం బాధితురాలికి న్యాయం చేయాలని విన్నవించింది.

ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, ఆదివాసి నాయకపోడు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ లింగన్న మాట్లాడుతూ, ఆదివాసి నాయకపోడు తెగకు చెందిన చిన్నమ్మపై సర్పంచ్ మల్లికార్జున రెడ్డి దాడి చేసి రెండు నెలలు గడుస్తున్నా జిల్లా పోలీస్ యంత్రాంగం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపకపోవడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే నిందితులు బాహాటంగా తిరుగుతున్నారని, చట్టం తన పని తాను చేయడంలో విఫలమవుతోందని వారు ఆరోపించారు. కేవలం సర్పంచ్ పైనే కాకుండా, పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ చేయడంతో కావాలని ఆందోళన చేసిన వ్యక్తులపై కూడా కఠినమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

?బాధిత మహిళకు వెంటనే న్యాయం చేకూర్చాలని, నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్, మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ నాయకపోడు మండల అధ్యక్షుడు భీమన్న, నాయకులు మల్లేష్, భూమవ్వ తదితరులు పాల్గొని బాధితురాలికి అండగా నిలిచారు. వినతిని స్వీకరించిన చైర్మన్,మంత్రి, ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేలా ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. వెల్మకన్న వసురం తండాలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుమ్మరి శివలీల సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు ప్రహరీ గోడ నిర్మాణం అవసరమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ చౌదరి పేట ప్రభు వార్డు సభ్యులు శత్రు నాయక్, గణేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవి సాగర్, బొడ్డ అశోక్, నాగరాజు, సాయి గౌడ్, రజాక్, గోపాల్, మాన్య రాజు, రమేష్, శీను, విటల్, భాస్కర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు తీర్చేందుకే భూముల రీ సర్వే

కొడిపల్లి ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర ): భూ సమస్యలను తీర్చడానికి భూములు రీ సర్వే చేయడం జరుగుతుందని మెదక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి కిషన్ గ్రామస్తులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో భూభారతి భూములు రీ సర్వే గ్రామసభ అవగాహన సదస్సును గ్రామ సర్పంచ్ పెరుమండ్ల కాడి యశోద బాలకృష్ణ అధ్యక్షతన సమావేశాన్ని (తాత్కాలిక) గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి కిషన్ నర్సాపూర్, ఆర్డీవో మైపాల్ రెడ్డి ,డిఐ రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ భూముల రి సర్వే ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని సర్వేకు వచ్చిన అధికారులకు గ్రామస్తులు సహకరించాలని అన్నారు. .

అనంతరం ఏడి కిషన్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం భూభారతి 2025 చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని దీంతో గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం భూ సర్వే నిర్వహించారని మన తెలంగాణ రాష్ట్రంలో నిజాం కాలంలో సర్వే జరిగిందని అదే సర్వేతో నేటికీ కొనసాగుతుందని అన్నారు. దీంతో కొన్ని రికార్డులు కనిపించక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు మళ్లీ తిరిగి ప్రభుత్వం ఆ రికార్డులన్నింటినీ ఆధునికరించడానికి భూముల రీ సర్వే కార్యక్రమాన్ని తేవడం జరిగిందన్నారు. డిజిటల్ సర్వే తో ఎంతో ప్రయోజనం ఉంటుందని దీని ద్వారా రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. సర్వే అధికారులు గ్రామంలో సర్వే నిర్వహించినప్పుడు రైతుకు సంబంధించిన భూమి వివరాలు సంబంధిత దస్తావేజులను అధికారులకు అందజేయాలన్నారు. పొజిషన్ చూసి గ్రామసభల ద్వారా కొత్త సర్వేనెంబర్ డిజిటల్ పాస్ బుక్కులు మ్యాప్ తో సహా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే మొదట గ్రామ శివారు వ్యవసాయ భూమి, గ్రామ కంఠం, మూడు భాగాల్లో డిజిటల్ సర్వే నిర్వహిస్తారన్నారు. గ్రామాల్లో ఇంటి స్థలాల విషయంలో సర్వే నాడు గ్రామస్తులు విధిగా ఉండి పొజిషన్ సంబంధిత పత్రాలు అధికారులకు అందించాలన్నారు. దీంతో సర్వే అనంతరం కొత్త ఇంటి నెంబర్లను ఇంటి స్థలాల టైటిల్ ఓనర్ షిప్ రైట్ అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో పొజిషన్ పట్టా సాదాబాయినామా ఇలా అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని డిజిటల్ సర్వే తో గ్రామస్తులు పూర్తిస్థాయి సహకార సహకారాలు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సర్వేకు సహకరించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు అనంతరం అధికారులను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, శాలువాలతో ఘనంగా సత్కరించారు..

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రామారావు ఆర్ ఐ విజయలక్ష్మి,, సర్వేయర్ మొగులయ్య , పంచాయతీ కార్యదర్శి జ్యోతి, జిపిఓ వేణుగోపాల్, గ్రామ ఉపసర్పంచ్ గాదే సత్యనారాయణ, వార్డు సభ్యులు నాయిని కృష్ణ గౌడ్, పాము సత్యనారాయణ, పాం శోభ, గాదే రాకేష్ సదశివపల్లి సర్పంచ్ బోయిన వీరయ్య , మాజీ సర్పంచ్ పాండ్ర నర్సింగరావు,పాంపల్లి గ్రామ పెద్దలు, యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ముధోల్ లో 97 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



?ముధోల్ ,ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర): నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముధోల్ మరియు తానూర్ మండలాలకు చెందిన 97 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు,?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు,ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కోదాడ్‌లో విజ్ఞోని 325వ బ్రాంచ్ ప్రారంభం

### -తెలంగాణలో విస్తరణకు మరొక అడుగు

కోదాడ, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): వైవిధ్యభరిత ఆర్థిక సేవల సంస్థ విజ్ఞోని (గతంలో యూనిమోని) కోదాడ్‌లో రంగా థియేటర్ సమీపంలో ని చంద్ర మౌళి కాంప్లెక్స్‌లో 325వ బ్రాంచ్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు.ఈ బ్రాంచ్ ను బుధవారం ఆంధ్ర, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్, జోనల్ హెడ్ టి. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో 32వ శాఖ కావడం విశేషం అన్నారు. కోదాడ అభివృద్ధికి రైతులు, చిన్న వ్యాపారులు కీలకమని, వారికి సులభమైన రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యమని శ్రీనివాస రెడ్డి తెలిపారు.బంగారు రుణాలు, విదేశీ మారకం, విదేశాలకు డబ్బు పంపిణీ, మల్టీ కరెన్సీ ట్రావెల్ కార్డులు, డిజిటల్ చెల్లింపులు, బీమా తదితర సేవలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా 300కు పైగా శాఖలతో సంస్థ వినియోగదారులకు విశ్వసనీయ ఆర్థిక పరిష్కారాలు కోసం కృషి చేస్తుందన్నారు.సంస్థ సి ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఎంపీపీ ఎస్ జి. ఆజాద్ నగర్‌కు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రీజినల్ హెడ్ కె. వెంకట సుబ్బయ్య, బ్రాంచ్ హెడ్ వీరేందర్ జాటోత్, సిబ్బంది, విశిష్ట అతిథులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## కష్టపడినవారికే ఫలితం

### -12వ వార్డు కౌన్సిలర్‌కు అభినందనలు.



కోదాడ, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): కష్టపడి పని చేసిన వారికే ఫలితం దక్కుతుందని కోదాడ పట్టణం మాజీ కౌన్సిలర్ వీరారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన గుండపునేని పద్మావతి నాగేశ్వరరావును ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అభినందించారు.

ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే నిరంతర శ్రమ, సేవా భావం అవసరమని అన్నారు. గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేసే నాయకురాలని కొనియాడారు. ఆమె విజయం ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. అనంతరం గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ గెలుపును కాంక్షిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించిన మాజీ కౌన్సిలర్ వీరారెడ్డి, ఎరగాని సురేష్, నున్నం నరేష్, పర్వతం శ్రీను తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ అభివృద్ధిని కోరుతూ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి శ్రేయోభిలాషిని ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

## నిర్మాణ పనులు పరిశీలించిన ఆర్డీవో

స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 18 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ డివిజన్ కేంద్రంలోని 132 / 33 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్ ఆవరణలో నిర్మిస్తున్న డిఈ, ఈఆర్ఓ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆర్డీఓ డిఎస్ వెంకన్న బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ సతీష్ కుమార్, విద్యుత్ శాఖ డిఈ సారయ్య, ఆర్ అండ్ బి ఏఈ భాస్కర్ ఉన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

గద్వాల ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర) : బుధవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన జిల్లాకు చెందిన విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాకు చెందిన విష్ణు లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించి విశేష ప్రతిభ చూపించారు. నిఖిత క్యారమ్స్‌లో, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించింది. వినయ్ కుమార్, విజయేంద్ర రన్నింగ్ విభాగంలో రెండో స్థానం సాధించి జిల్లాకు పేరు తెచ్చారు. విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు



వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి, సెక్టోరియల్ అధికారులు కర్రెప్ప, మైఖేల్, శ్రీనివాసులు, శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసి సన్మానించిన మున్సిపల్ చైర్పర్సన్

### -మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోటే కోదాడ అభివృద్ధి సాధ్యం.

### -మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు

కోదాడ, ఫిబ్రవరి 18(విజన్ ఆంధ్ర): సాధారణ ఎన్నికలలో గెలుపొంది కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన ఎర్నేని కుసుమ బాబు బుధవారం ఇరిగేషన్ సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మేళ్లచెరువులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ కుసుమా బాబు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతోటే నేను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనానని గుర్తు చేశారు. వారి సహాయ సహకారాలతోటి కోదాడను తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని గుర్తు చేశారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహాయ సహకారాలు మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని గుర్తు చేశారు. ఈ



కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ బార్అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, రావెళ్ళ కృష్ణారావు, ప్రసాద్, దావల్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ద్వారా 4గ్రామాల ప్రజలకు ఊరట

- ➔గ్రామాలకు చేరని మిషన్ నీళ్లు అనే కథనానికి స్పందించిన అధికారులు
- ➔తాత్కాలిక మరమత్తులు చెసి నీటి సరఫరా
- ➔త్వరలో నే శాశ్వత పరిష్కారం



కాగజ్ నగర్ ఫిబ్రవరి18(విజన్ ఆంధ్ర) : గత రెండు నెలలుగా మిషన్ భగీరథ మెయిన్ పైప్ లీకేజీతో కౌటాల మండలంలోని నాలుగు గ్రామాల కు నీళ్ల సరఫరా నిలిచి పోయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న విషయం పై స్పందించిన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల ఎంపిడిఓ కోట ప్రసాద్ బుధవారం తాత్కాలిక పనులు ప్రారంభించారు. మిషన్ భగీరథ ఏ ఈ సిద్దార్థ సిబ్బంది సహాయంతో పైప్ లైన్ తవ్వి మరమత్తులు చేయించారు, రెండు రోజుల్లో పార్డి, కౌటి, సాండ్ గాం, వీరవెల్లి గ్రామాలకు నీటి సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మెయిన్ లైన్ పైపు లీకేజీ రావడం, లీకేజీ పరిసర ప్రాంతంలో ఇండ్లు ఉండటంతో మరమత్తులు చేయడానికి ఇబ్బంది ఏర్పడటం వలన రెండు నెలలుగా సరఫరా ఆగిపోయింది, లైన్ వేరే చోట నుండి మార్చడానికి నూతన పైప్ లైన్ రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉండటంతో తాత్కాలికంగా మరమత్తులు చేసి భగీరథ నీళ్లు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, తొందరలోనే నూతన పైప్ లైన్ వేయిస్తామని అన్నారు.కార్యక్రమంలో ఏ ఈ సిద్దార్థ, ఎంపిడిఓ ప్రసాద్ ,సర్పంచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

